
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

3



కృష్ణా జిల్లా వార్తలు

శనివారం 2 ఆగస్టు 2025



ప్రకాశం బ్యారేజీ వద్ద సముద్రంలోకి వృథాగా పోతున్న నీరు



మొవ్వ మండలంలోని యద్దనపూడి, పెదసనగల్లు గ్రామాల్లో నెర్రలిచ్చిన వరి పొలాలు

ఓవైపు లక్షల క్యూసెక్కుల కృష్ణానది నీరు కడలిపాలవుతోంది. మరోవైపు చుక్కనీరు లేక ఎకరాలకు ఎకరాలు నెర్రలిస్తున్నాయి. చెంతనే నిండుకుండలా నీరు ఉబికి వస్తున్నా.. వరి పైరుకు చుక్కనీరు చిక్కలేని విచిత్ర పరిస్థితులు జిల్లా అన్నదాతలను కన్నీటిలో ముంచేశాయి. కొద్దిరోజులుగా వరుణుడు ముఖం చాటేయడం, ఎండలు మండిపోతుండటం, ఎగువ ప్రాంత రైతులు సాగునీటిని దిగువకు రానీయకపోవడం వంటి కారణాల వల్ల పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో సాగునీటి ఎద్దడి నెలకొంది. నీటిపారుదల శాఖ అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్లే ఇలా జరుగుతోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మచిలీపట్నం/కూచిపూడి, ఆంధ్రజ్యోతి

నీరంతా ఊరంతా

వృథా.. వ్యథ..

జిల్లాలో కొనసాగుతున్న నీటి ఎద్దడి

బ్యారేజీ నుంచి రోజూ లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి..

- కృష్ణమ్మ చెంతే ఉన్నా వరిపైరుకు చుక్కనీరు అందని దుస్థితి
- కాల్వల్లో తూడు పేరుకుపోవడంతో నీరు పారని దీనావస్థ
- కంకిపాడు వద్ద ఇప్పుడు తూడు, నాచు తొలగింపు పనులు
- వరద నీరు వస్తున్న సమయంలో అధికారుల హడావిడి తంతు
- నీరందక నెర్రలిచ్చిన మొవ్వ మండలంలోని పంట పొలాలు
- పెడన నియోజకవర్గంలోని రైతుల పరిస్థితి కూడా ఇంతే..
- పంటలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే కాగిత వద్ద ఆవేదన

మొవ్వ మండలంలో నెర్రలిచ్చిన పొలాలు

మొవ్వ మండలంలోని కూచిపూడి, యద్దనపూడి, మొవ్వ, పెదముత్తేవి, ఐనంపూడి, కారకంపాడు తదితర గ్రామాల్లోని పంట పొలాలకు సాగునీరు అందట్లేదు. వీరంకిలాకు సెక్షన్ నుంచి ఈ గ్రామాల్లోని పొలాలకు బీమనది, మిగతా 4లో..

పెడన నియోజకవర్గంలోనూ నీటి ఎద్దడి

పెడన నియోజకవర్గంలోని పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో సాగునీటి ఎద్దడి నెలకొంది. దీంతో రైతులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రైతులతో కలిసి ఎమ్మెల్యే కాగిత శుక్రవారం కౌతవరం లాకుల వద్దకు వెళ్లారు. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. బంటుమిల్లి కెనాల్‌కు 950 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉండగా, కేవలం 450 క్యూసెక్కులే విడుదల చేస్తుండటంపై నీటిపారుదల శాఖ డీఈ ఎస్.శ్రీనును ఆయన నిలదీశారు. పెడన నియోజకవర్గంలోని భూముల్లో చౌడుశాతం అధికంగా ఉంటోందని, సాగునీటిని సక్రమంగా విడుదల చేయకపోవడంతో ఎండల తీవ్రతకు వెదజల్లే పద్ధతిన సాగుచేసిన వరిపైరు ఎండిపోతోందని ఎమ్మెల్యే అధికారులతో అన్నారు. బంటుమిల్లి కెనాల్‌కు సక్రమంగా సాగునీటిని అందజేయాలని అధికారులను ఆదేశించారు. కైకలూరు తదితర ప్రాంతాల్లోని చేపల చెరువులకు నీటిని విడుదల చేసి, పెడన నియోజకవర్గంలోని పొలాలకు విడుదల చేయకపోవడం ఏమిటని నిలదీశారు.

18-19 టీఎంసీలు.. ప్రకాశం బ్యారేజీ నుంచి రోజూ సముద్రంలోకి వృథాగా పోతున్న నీటి లెక్క ఇది. ఎగువ నుంచి ఉరకలేసుకుంటూ వస్తున్న కృష్ణమ్మ అదే వేగంతో కడలిలో కలిసిపోతోంది. బ్యారేజీకి దిగువన నిర్మించాల్సిన మినీ బ్యారేజీలు కాగితాలకే పరిమితం కాగా, వరదలు వచ్చిన ప్రతిసారీ వందలాది టీఎంసీల నీరు సముద్రంపాలవుతోంది.

కన్నీటితో కడలిలోకి..

సముద్రంలోకి వృథాగా పోతున్న కృష్ణానది నీరు

- రోజూ వందల టీఎంసీల నీరు విడుదల
- ఈ ఏడాది ఇప్పటివరకు 42 టీఎంసీలు
- కాగితాలకే పరిమితమైన మినీ బ్యారేజీలు
- నాడు ఉత్తుత్తి హడావిడి చేసిన వైసీపీ సర్కార్
- 'కూటమి' నిర్ణయం కోసం ఎదురుచూపులు

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : ప్రస్తుతం బ్యారేజీ వద్ద 2లక్షల35వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ఇక్కడ పూర్తిస్థాయి నీటిమట్టం 3.07 టీఎంసీలు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీటిమట్టం ఉండటంతో ఎగువ నుంచి వస్తున్న నీటిని కిందకు వదిలేస్తున్నారు. ఈ ఏడాది బ్యారేజీకి ఇన్‌ఫ్లో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 42 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లిపోయింది. ఇన్‌ఫ్లో ఆగే వరకు ఈ వృథా కొనసాగుతూనే ఉంటుంది. రోజుకు సరాసరిన 18-19 టీఎంసీలు మిగతా 4లో..

వేగవంతంగా..

జగనన్న స్థలాల సర్వే

జిల్లాలో అనర్హుల ఏరివేతపై యంత్రాంగం దృష్టి

- నాడు వైసీపీ కార్యకర్తల ముసుగులో ఉచిత స్థలాలు
- అనర్హులను గుర్తించి తొలగించాలని ప్రభుత్వ ఆదేశాలు
- జిల్లాలో రెండు నెలలుగా సాగుతున్న సర్వే ప్రక్రియ
- నేటి నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు
- మండలాలవారీగా చేసేందుకు తహసీల్దార్ల సమావేశాలు
- అనర్హుల గుర్తింపులోనూ గందరగోళం



గిలకలదిండిలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించని లే అవుట్

లక్షకుపైగా లబ్ధిదారులు.. వేలసంఖ్యలో ఇంటి స్థలాలు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరిట జరిగిన ఉచిత స్థలాల పంపిణీ ఇది. ఈ ఉచితం వెనుక వైసీపీ కార్యకర్తల ముసుగులో అనర్హులు స్థలాలు పొందడంపై కూటమి ప్రభుత్వం దృష్టిపెట్టింది. అనర్హులను గుర్తించి, స్థలాలు వెనక్కి తీసుకునే సర్వే ప్రక్రియ జిల్లాలో వేగవంతమైంది. ఇప్పటికే వెయ్యిమంది అనర్హులను గుర్తించగా, త్వరలో మరికొందరిని ఆ జాబితాలో చేర్చనున్నారు. అయితే, ఈ సర్వేలోనూ ఇబ్బందులు లేకపోలేదు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : గత వైసీపీ హయాంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాల కేటాయింపులో అవకతవకలను సరిచేసే కార్యక్రమానికి ప్రభుత్వం తెరలేపింది. వైసీపీ కార్యకర్తల ముసుగులో ఆ పార్టీ నేతలు, వారి అనుచరులకు అడ్డగోలుగా స్థలాలు ఇచ్చేశారు. కొందరు ఇళ్లు కూడా నిర్మించుకున్నారు. మరికొందరు ఈ స్థలాలను విక్రయించేశారు. స్థలాల పంపిణీ కోసం భూమి కొనుగోలు చేసిన సమయంలోనూ వైసీపీ నాయకులు తెరవెనుక చక్రంతిప్పి కమీషన్లు కాజేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో 80 శాతం మంది అనర్హులకు స్థలాలు ఇచ్చారని తేలడంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. జిల్లాలోని అన్ని జగనన్న కాలనీల్లో స్థలాలు పొందిన మిగతా 4లో..

రెండు నెలలుగా సాగుతున్న సర్వే

జగనన్న కాలనీల్లో ఇచ్చిన స్థలాలు పొందిన లబ్ధిదారుల్లో ఎంతమంది అనర్హులు ఉన్నారనే అంశంపై సర్వేచేసి నివేదిక ఇవ్వాలని రెండు నెలల క్రితమే ప్రభుత్వం ఆదేశించింది. దీంతో రెవెన్యూ విభాగంలోని వీఆర్వోలు, మున్సిపల్ విభాగ అధికారులు సర్వే చేస్తున్నారు. కానీ, వేగవంతంగా జరగట్లేదు. గ్రామ, పట్టణ స్థాయిలో వైసీపీ నాయకులు అడ్డుపడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. స్థలాల జాబితాలు తయారుచేసే సమయంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిపై వివిధ రూపాల్లో వైసీపీ నాయకులు ఒత్తిడి తెచ్చి అనర్హులనూ అర్హులుగా చూపించారు. స్థలాలు ఇప్పించారు. అక్రమంగా స్థలాలు తీసుకున్నారని పలువురు ఫిర్యాదులు చేసినా.. అప్పట్లో అధికారులు పట్టించుకోలేదు.



పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద వరద ప్రవాహం

పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద వరద ఉధృతి

అవనిగడ్డ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువ ప్రాంతానికి వరద నీరు విడుదల చేయటంతో పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద ప్రస్తుతం 4.40 లక్షల వరద ప్రవాహం కొనసాగుతోంది. నదీతీర ప్రాంత గ్రామాల ప్రజలు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులు ప్రకటించారు. రెండు రోజుల పాటు ఇదే తరహాలో వరద ప్రవాహం ఉంటుందని తెలిపారు.

అక్రమాలకు సహకారం

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లోని అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. లావాదేవీలన్నీ కంప్యూటరీకరించడం ద్వారా అవినీతి వ్యవహారాలు వెలుగుచూస్తున్నాయి.

జిల్లాలోని పీఏసీఎస్‌లలో వెలుగుచూస్తున్న అవినీతి

- లావాదేవీలన్నీ కంప్యూటరీకరించడం వల్లే..
- రశీదు పుస్తకాల్లో రుణాలు చెల్లించినవారి పేర్లు మాయం
- తవ్వినకొద్దీ పెరుగుతున్న అక్రమాల సొమ్ము
- కలెక్టర్, అధికారులకు బాధితుల ఫిర్యాదులు
- గోకవరం, తరకటూరు, నాగాయలంక, ముచ్చర్ల సొసైటీల్లో విచారణ

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో గతంలో రైతులు చెల్లించిన సొమ్ముకు వెంటనే రశీదులు ఇచ్చేవారు. రశీదులను క్యాష్‌బుక్, లెడ్జర్లలో నమోదు చేసి, ఆ సొమ్మును దగ్గరలోని బ్రాంచికి సహకార సంఘ కార్యదర్శులు చెల్లించేవారు. కొన్ని సందర్భాల్లో రైతులు సహకార సంఘ కార్యదర్శులను రశీదులు అడగకుండానే వెళ్లిపోయేవారు. దీనిని ఆసరాగా చేసుకుని కొన్ని సహకార సంఘాలకు చెందిన కార్యదర్శులు అక్రమాలకు పాల్పడ్డారు. ఈ అక్రమాలపై ఇటీవల జిల్లా కలెక్టర్‌కు, మిగతా 4లో..



విచారణాధికారులు వీరే..

గోకవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో జరిగిన అక్రమాలపై అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగమల్లేశ్వరావు విచారణ జరుపుతున్నారు. నాగాయలంక సహకార సంఘంలో జరిగిన అవినీతి అక్రమాలపై కో-ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ గేల్ విచారణ జరుపుతున్నారు. ముచ్చర్ల సహకార సంఘంలో జరిగిన అవినీతిని సీనియర్ ఇన్‌స్పెక్టర్ రత్నకుమార్ విచారణ చేస్తున్నారు. తరకటూరు సహకార సంఘంలో జరిగిన అక్రమాలను సీనియర్ ఇన్‌స్పెక్టర్ రాజా రవిగోపాల్ నిగ్గు తేలుస్తున్నారు.

రౌడీ చీటర్లు

జిల్లాలో పెరిగిన రౌడీషీటర్ల సంఖ్య

జిల్లాలో రౌడీషీటర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి అధికార ప్రజాప్రతినిధులు, నాయకుల అండతో దందాలు, బెదిరింపులు, భయభ్రాంతులకు గురిచేసిన వారు, కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అదే పంథాలో ఉన్నారు. నాడు నాయకుల ప్రోద్బలంతో కేసుల నుంచి తప్పుకొన్న వారిలో ఇప్పటికీ మార్పు రావడంతో రౌడీషీట్లు తెరిచి పోలీసులు వార్నింగ్ ఇస్తున్నారు.

- వైసీపీ ప్రభుత్వంలో నేరాలకు పాల్పడినవారే ఎక్కువ
- నాడు రాజకీయ నాయకుల అండతో రక్షణ
- నేడు కూడా అదే రౌడీయిజం.. కేసుల నమోదు
- బందరు డివిజన్‌లో పెరిగిన రౌడీషీట్లు
- గుడివాడ, అవనిగడ్డ డివిజన్లలోనూ అదే పరిస్థితి
- గన్నవరం డివిజన్ పరిధిలో స్వల్పంగా..
- ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్.. నిరంతర నిఘా



మచిలీపట్నం క్రైమ్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : గడిచిన ఏడాదిలో జిల్లాలో రౌడీషీటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. జిల్లా ఎస్పీ కార్యాలయం పరిధిలో గన్నవరం, అవనిగడ్డ, గుడివాడ, బందరు సబ్ డివిజన్లు ఉండగా, ఒక్క గన్నవరం సబ్ డివిజన్ మినహా అన్ని సబ్ డివిజన్లలో రౌడీషీటర్ల సంఖ్య పెరిగింది. బందరు సబ్ డివిజన్‌లో 2024లో 279 మంది రౌడీషీటర్లు ఉండగా, ఇప్పుడు 348కు చేరింది. గుడివాడ సబ్ డివిజన్‌లో 176గా ఉన్న సంఖ్య ఇప్పుడు 212కు వెళ్లింది. గన్నవరం సబ్ డివిజన్ విషయానికొస్తే.. మిగతా 4లో..



వరదకు కొట్టుకుపోయిన కాజ్‌వే
- పాత ఎడ్లంకకు బాహ్యప్రపంచంతో తెగిపోయిన సంబంధాలు 6

అవనిగడ్డ ఆరో జిల్లాకోర్టుకు తొలగిన అడ్డంకులు
- మచిలీపట్నం బార్ పూర్వ సభ్యుల ఎస్ఎల్పీని కొట్టివేసిన సుప్రీంకోర్టు 4



ఇచ్చిన హామీ నెరవేర్చిన ధీరుడు సీఎం చంద్రబాబు
- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ 6



వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన ఆలయ ముఖద్వారం

వైభవంగా దుర్గామల్లేశ్వరుల నిత్య పూజలు

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరులకు శ్రావణ శుక్రవారం నిత్య పూజలు వైభవంగా జరిగాయి. కనకదుర్గమ్మకు ప్రీతిపాత్రమైన శుక్రవారం పురస్కరించుకుని భక్తులు లక్ష కుంకుమార్చన, చండీయాగం, శ్రీచక్ర నవావరణార్చన, శాంతి కళ్యాణం పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రావణ రెండో శుక్రవారం సందర్భంగా ఆలయం లోపల, ప్రధాన ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పుష్పాలంకరణలు చేశారు. వివిధ రకాల పూలతో అలంకరణలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక కుంకుమార్చన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందారు. ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణ నెలకొంది. ఈనెల 8న వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని ప్రధానాలయంలో అమ్మవారిని శ్రీవరలక్ష్మీదేవిగా అలంకరణ చేస్తారు.



కొండపై భక్తుల రద్దీ

పవిత్ర శ్రావణ మాస రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. రద్దీని నియంత్రించడానికి ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు కుటుంబాలతో తరలివచ్చారు. తలనీలాలు సమర్పించుకుని, కృష్ణానదిలో పవిత్ర స్నానాలు చేసి అమ్మవారి దర్శనానికి కొండపైకి చేరుకున్నారు. పలువురు భక్తులు పొంగళ్లు సమర్పించారు. క్యూలైన్లలో పరిస్థితిని, భక్తుల రాకపోకలను అధికారులు పర్యవేక్షించారు.



దాతలకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ సిబ్బంది

అన్నదాన పథకానికి విరాళాలు

దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి పలువురు దాతలు శుక్రవారం విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది దాతలకు అమ్మవారి దర్శనం కల్పించారు. రాజమండ్రికి చెందిన ఎం.ప్రేమ్ కుమార్ రూ.1,00,116లు, విజయవాడ పటమటకు చెందిన ఎం.వెంకటలక్ష్మి వారి కుమారుడు ఎం.శ్రీనివాస్, కోడలు లలిత పేరున రూ.1,00,116లు విరాళంగా అందజేశారు.

వైసీపీ పాలనలో మాఫియా రాజ్యం

- భారీగా ఇసుక, మద్యం దోపిడీ
- దేవినేని ఉమామహేశ్వరరావు



ఆంధ్రజ్యోతి కథనాలను చూపుతున్న దేవినేని ఉమా

వన్‌టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ పాలనలో మాఫియా రాజ్యం కొనసాగిందని, భారీగా ఇసుక, మద్యం దోపిడీ జరిగిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ పాలనలో స్కామ్‌లు దాపరికం లేకుండా జరిగాయని ఆరోపించారు. ఇసుక అక్రమ తవ్వకాలపై సిట్ ఉపగ్రహ చిత్రాల ఆధారంగా వెల్లడించిందన్నారు. ఇప్పటి వరకు 1.22 కోట్ల టన్నుల అక్రమ తవ్వకాలు బహిర్గతమయ్యాయని, ఇంకా 2.69 కోట్ల టన్నుల వివరాలు తేల్చవలసి ఉందన్నారు. మొత్తం విలువ రూ.4వేల కోట్లకు పైగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇసుక దోపిడీకి వైవీసుబ్బారెడ్డి, అతడి కుమారుడు, ముఠా కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. వీరిపై సిట్ విచారణ జరపాలని, అమెరికాలో ప్రారంభించిన రియల్ ఎస్టేట్ వ్యాపారాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లాలోనే నెలకు రూ.22కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం కట్టారని విమర్శించారు. పెట్టెలు పెట్టెలుగా డబ్బులు తరలించారని, ఆ డబ్బులు కంటైనర్‌లో ఎక్కడకు వెళ్లాయో తేల్చాలని, బెంగుళూరు ప్యాలెస్‌లో ఎంతెంత నల్లధనం దాచారో తేల్చాలని డిమాండ్ చేశారు.

సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి

- జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి



వన్‌టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు పక్షపాతి అని ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆటోనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న నీటి పన్ను బకాయిలపై 85 కోట్ల వడ్డీని కూటమి ప్రభుత్వం మాఫీ చేయడంపై రైతాంగం హర్షం వ్యక్తం చేసిందన్నారు. చంద్రబాబు రైతు పక్షపాతి అన్నారు. అన్నదాత సుఖీభవ రేపటి నుంచి రైతుల ఖాతాలో జమవుతుందని, కేంద్రం ఇచ్చే రూ.2వేలతో కలిపి రూ.7వేలు రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమచేస్తుందని తెలిపారు. వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 450 కోట్లు విడుదల చేయడంపై రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారన్నారు. జగన్ రెడ్డి పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. రైతులకు అందవలసిన బీమా సొమ్మును కూడా పక్కదారి పట్టించాడని, రైతులు పండించిన మామిడికాయలను పరామర్శల పేరుతో రోడ్లపై పోయించి, ట్రాక్టర్లతో తొక్కించి అవమానించాడన్నారు.

ఒకే కుటుంబంలో ఇద్దరికి కానిస్టేబుల్ జాబ్స్



శ్రావణి, సరస్వతి

విస్సన్నపేట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పుట్రేల గ్రామంలో ఒకే కుటుంబం నుంచి ఐదుగురు పోలీసు ఉద్యోగాలు సాధించారు. శుక్రవారం విడుదలైన ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఎన్టీఆర్‌జిల్లా విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన అంగటి శ్రావణి, అంగటి సరస్వతిలు కానిస్టేబుల్స్ (సివిల్) ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 2014లో వీరి సోదరి అంగటి మాధవి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. అంగటి వెంకట కృష్ణారావు 2013లో, మొగలి మురళీకృష్ణ 2018లో సివిల్ కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు. ఒకే కుటుంబం నుంచి ఐదుగురు పోలీస్ విభాగంలో విధులు నిర్వహించడం గర్వంగా ఉందని గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

ఊరు దాటిన సేవలు!



తుమ్మలపాలెం గ్రామంలోని సచివాలయం

- తుమ్మలపాలెం సచివాలయానికి ఈలప్రోలు గ్రామస్థులు
- అధికారుల అనాలోచిత నిర్ణయంతో ఆరేళ్లుగా అవస్థలు

(ఇబ్రహీంపట్నం, ఆంధ్రజ్యోతి)

ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు గత ప్రభుత్వం తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ ఈలప్రోలు గ్రామస్థులకు ఇబ్బందికరంగా మారింది. ఆరేళ్లుగా సచివాలయ సేవలు పొందేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు గ్రామాన్ని తుమ్మలపాలెంలో కలిపి అధికారులు చేతులు దులుపుకున్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయం ఈలప్రోలు గ్రామస్థులకు తలనొప్పిగా తయారైంది. రెండుగ్రామాల మధ్య ఏకంగా ఎనిమిది కిలోమీటర్ల దూరం ఉంది. పైగా ఈలప్రోలు నుంచి తుమ్మలపాలెం రావాలంటే మధ్యలో రైల్వే గేటు, విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి దాటాలి. ఈలప్రోలు పక్కనే ఉన్న గుంటుపల్లిలోగాని, పక్కనే ఉన్న కొండపల్లి సచివాలయంలోగాని కలిపితే ప్రజలకు ఇబ్బందులు ఉండవని గ్రామస్థులు చెబుతున్నారు.

ఇబ్బందులు తప్పడంలేదు..

సచివాలయం ద్వారా సేవలు పొందేందుకు ఈలప్రోలు గ్రామస్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంత దూరాన ఉన్న సచివాలయానికి వెళ్లి పనులు చేయించుకోవాలంటే రోజంతా పడుతుందని గ్రామస్థులు వాపోతున్నారు. సచివాలయ సిబ్బంది సైతం ఈలప్రోలు గ్రామం వెళ్లాలంటే దూరాభారం కారణంగా గ్రామస్థులే అక్కడికి వెళ్లక తప్పని పరిస్థితి. ఈలప్రోలు గ్రామానికి సమీపంలో ఉన్న కొండపల్లి, గుంటుపల్లిలో కలపాలని పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకుండా పోయిందన్నారు.

ప్రత్యేక సచివాలయం చేయాలి

ఈలప్రోలు గ్రామానికి ప్రత్యేక సచివాలయం ఏర్పాటు చేయాలన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. గ్రామంలో జనాభా సుమారు 2,500 మంది, పక్కనే కొత్తగా ఏర్పడిన కాలనీలోని మరో 1,000 మంది వరకు ఉండటంతో సచివాలయంగా చేస్తే మంచిదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

ఎవరూ పట్టించుకోవడం లేదు

- వల్లూరి కిషోర్ కుమార్ (ఈలప్రోలు)



ఎక్కడో దూరంగా ఉన్న తుమ్మలపాలెంలో సచివాలయాలనికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటోంది. సచివాలయాల వ్యవస్థ ప్రారంభమైనప్పుడే గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేసినా అధికారులు పట్టించుకోలేదు. అనేక మార్లు అర్జీలు పెట్టినా ప్రయోజనం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామస్థుల ఇబ్బందులను తొలగించాలి.

వృద్ధులు, పిల్లలకు మరింత ఇబ్బంది

దామా హనుమంతరావు (ఈలప్రోలు)



తుమ్మలపాలెం వెళ్లాలంటే వృద్ధులు, పిల్లలు ఇబ్బంది పడాల్సి వస్తున్నది. పైగా రైల్వే ట్రాక్, నేషనల్ హైవే దాటి సచివాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి. ప్రజలకు మేలు చేయాలంటే సచివాలయం దగ్గర్లో ఉండాలి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సచివాలయాన్ని సమీప గ్రామాల్లో కలపాలి.



సభలో మాట్లాడుతున్న సీపీఐ రామకృష్ణ

దిల్లీ వెళ్లిన చంద్రబాబు ఏం తెచ్చారు!

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ధ్వజం

జగ్గయ్యపేట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : గతంలో దేశ ప్రధానులుగా చేసిన నెహ్రూ నుంచి మన్మోహన్ వరకు ఎవరూ అమెరికాకు ఇంతలా భయపడలేదని, ప్రధాని మోదీ పిరికితనం వల్ల దేశానికి నగుబాటు తప్పడంలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. ప్రపంచ వేదికలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తానే భారత్, పాక్‌ల మధ్య యుద్ధాన్ని ఆపానని చెబుతుంటే.. రష్యాతో వ్యాపారం చేస్తున్నందుకు 25శాతం సుంకం విధిస్తే ఖండించలేని, నోరు మెదపని ప్రధానిని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు, ఆర్‌ఎస్‌ఎస్, సంఘ్‌లతో పోటీగా ప్రశంసిస్తున్నారని ఎద్దేవా చేశారు. శుక్రవారం జగ్గయ్యపేటలో జిల్లా సీపీఐ ద్వితీయ మహాసభల సందర్భంగా పొట్టి శ్రీరాములు చౌక్‌లో జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామకృష్ణ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 2014లో అధికారం చేపట్టిన మోదీ 11 సంవత్సరాల్లో ఒక్క హామీనైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. విదేశాల నుంచి ఎంత నల్లధనం వెలికితీశారు, 2కోట్ల మందికి ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారు, ధరలు తగ్గించారా.. ఏం చేశారని నిలదీశారు.

అవనిగడ్డ జిల్లా కోర్టుకు తొలగిన అడ్డంకులు

అవనిగడ్డ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డలో ఏర్పాటుచేసిన ఆరో అదనపు జిల్లా కోర్టుకు ఏర్పడిన చట్టపరమైన అడ్డంకులు ఎట్టకేలకు పూర్తిగా తొలగిపోయాయి. అవనిగడ్డలో అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏర్పాటుచేయాలని 2024లో న్యాయశాఖ నిర్ణయం తీసుకోగా దానిని వ్యతిరేకిస్తూ మచిలీపట్నం న్యాయవాదులు హైకోర్టులో వేసిన పిటీషన్‌ను కొట్టివేయటంతో న్యాయశాఖ ఇటీవల అవనిగడ్డలో ఆరో అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏర్పాటుచేసింది. అయితే దీనిపై మచిలీపట్నం బార్ అసోసియేషన్ పూర్వ నాయకులు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేశారు. శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లు అవనిగడ్డలో జిల్లా అదనపు కోర్టు ఏర్పాటును సమర్థిస్తూ మచిలీపట్నం బార్ అసోసియేషన్ పూర్వ సభ్యులు వేసిన ఎస్ఎల్పీని డిస్మిస్ చేసినట్టు అవనిగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సనకా రఘురామప్రసాద్ తెలిపారు. కోర్టులు ఏర్పాటు చేసేది ప్రజల కోసమనీ, వారికి త్వరితగతిన న్యాయం అందేలా చూడటమే కోర్టుల ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యమని న్యాయమూర్తులు తీర్పులో వ్యాఖ్యానించారని రఘురామప్రసాద్ వివరించారు. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా వచ్చిన అదనపు జిల్లా జడ్జి కోర్టుకు ఏర్పడిన చట్టపరమైన చిక్కులు శుక్రవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వీడిపోయాయని అవనిగడ్డ ప్రాంత న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ నేతల చొరవ.. మహిళకు పింఛన్ పునరుద్ధరణ

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : బతికే ఉన్న మహిళను చనిపోయిందని వలంటీర్లు చేసిన తప్పిదాన్ని సరిచేసి పెన్షన్ పునరుద్ధరించిన ఘటన బిళ్లనపల్లిలో జరిగింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బిళ్లనపల్లికి చెందిన కొడపావులూరి రామతులశమ్మ చనిపోయిందని వలంటీర్లు పింఛన్‌తో పాటు రేషన్‌కార్డు కూడా రెవెన్యూ సిబ్బంది తొలగించారు. స్థానిక టీడీపీ నాయకులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడటంతో రామతులశమ్మకు రేషన్ కార్డుతో పాటు పింఛన్ మంజూరైంది. శుక్రవారం టీడీపీ నేతలు ఆలూరి రామకృష్ణప్రసాద్, మాదాల శ్రీనివాసరావు తదితరులు మహిళను కలిసి పింఛన్ అందజేశారు.



మహిళకు పింఛన్ అందజేస్తున్న టీడీపీ నేతలు

వేగవంతంగా..

(3వ పేజీ తరువాయి)

లబ్ధిదారుల్లో అర్హులు ఎంతమంది, అనర్హులు ఎంత మంది ఉన్నారనే అంశంపై సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

ఇప్పటివరకు వెయ్యిమంది గుర్తింపు

జిల్లాలో 1.25 లక్షల ఇళ్ల స్థలాలను ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. స్థలాలు పొందిన వారిలో అనర్హులు ఎంతమంది ఉన్నారనే అంశంపై రెండు నెలలుగా సర్వే జరుగుతుండగా, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తమ నివేదికలో ఇప్పటివరకు వెయ్యిమందిని అనర్హులు చూపించారు. వీఆర్వోల సర్వే నివేదిక పూర్తిస్థాయిలో అందలేదు. దీంతో ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. సర్వే ప్రక్రియ నత్తనడకన నడుస్తుండటంతో ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ శుక్రవారం రెవెన్యూ, మున్సిపల్ విభాగాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థలాలు పొందిన వారిలో అనర్హులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం నుంచే ఈ ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ ఆదేశాల మేరకు తహసీల్దార్లు వారి మండలాల పరిధిలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించి అనర్హులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయనున్నారు.

పెండింగ్‌లో 20 వేల దరఖాస్తులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఇప్పటివరకు స్థలాల కోసం 20 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. సచివాలయాల ద్వారా పేదలు ఈ దరఖాస్తులు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో జగనన్న కాలనీల్లో స్థలాలు తీసుకున్న వారిలో అనర్హులను గుర్తించి, వారి పట్టాలు రద్దుచేసి, అర్హులకు ఇస్తారా.. అనే అంశంపై చర్చ జరుగుతోంది. ఈ అంశంలోనూ ఇబ్బందులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. గతంలో స్థలాలు ఇచ్చిన కొద్దిరోజులకే లబ్ధిదారుడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారని చెబుతున్నారు. ఇప్పుడు జరిగే సర్వేలో అనర్హులను గుర్తించి, వారికి నోటీసులు జారీచేసి, స్థలం వెనక్కి తీసుకోవాలంటే తీవ్రజాప్యమయ్యే పరిస్థితి ఉందనేది వారి అభిప్రాయం. చాలా మంది అనర్హులు ఇప్పటికే ఇళ్లు కూడా నిర్మించుకున్నారు. ఉదాహరణకు మచిలీపట్నం కర్రగ్రహారం లే అవుట్‌లో 16 వేల ఇళ్ల స్థలాలు ఉన్నాయి. వీటిలో అధికశాతం మంది ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేదు. కొందరు వివిధ అవసరాల కోసం స్థలాలను విక్రయించేశారు. ఈ స్థితిలో ఎవరిని అర్హులుగా, అనర్హులుగా గుర్తిస్తారనే అంశం గందరగోళం ఏర్పడింది. గిలకలదిండిలో 950 మందికి పైగా లబ్ధిదారులకు స్థలాలు ఇవ్వగా, ఇక్కడ ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. ఖాళీ స్థలాలపై సర్వేచేసి ఎలాంటి నివేదికను ఇస్తారనే అంశంపైనా చర్చ నడుస్తోంది.

ప్రాణం మీదకు తెచ్చిన ఫేస్‌బుక్ స్నేహం

మచిలీపట్నం క్రైమ్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఫేస్‌బుక్ స్నేహం ఒక యువకుడి ప్రాణం మీదకు తెచ్చింది. సేకరించిన వివరాల ప్రకారం.. గుడివాడ మండలం తటివర్రు గ్రామానికి చెందిన కొల్లూరి సంపత్‌కుమార్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తాడు. ఫేస్‌బుక్ ద్వారా మచిలీపట్నానికి చెందిన యువతితో పరిచయం ఏర్పడి నిత్యం చాటింగ్ చేసేవాడు. ఇటీవల రాజు ఆమెను పెళ్లి చేసుకుంటానని చెప్పటంతో సదరు యువతి ముఖం చాటేసింది. దీంతో మనస్థాపానికి గురైన సంపత్ కుమార్ గడ్డిమందు తాగాడు. విషయం తెలుసుకున్న స్నేహితుడు యువరాజ్ సంపత్‌ను గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రభుత్వాసుపత్రి వైద్యుల సూచన మేరకు విజయవాడ తరలించారు.

సమస్యలు పరిష్కరించండి

- ఎస్‌డబ్ల్యుఎఫ్

బస్‌స్టేషన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 నుంచి ప్రారంభించనున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలులో భాగంగా ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ సుందరరావు, టి.పట్టాభిరామ్ దొర ఏపీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ కమిషనర్‌ను శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని నిర్ణయించటం సంతోషకరమని, ఈ పథకం అమలు ద్వారా మహిళల స్వయం నిర్ణయాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

అక్రమాలకు సహకారం

(3వ పేజీ తరువాయి)

అధికారులకు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని 212 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉండగా, వివాదాస్పద సంఘాల్లోని అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

పెరిగిన అక్రమాల సొమ్ము

బాధితుల ఫిర్యాదుల్లో బందరు మండలం గోకవరం సొసైటీలో రూ.75 లక్షల అక్రమాలు జరిగినట్టు చూపారు. అయితే, రశీదులు, క్యాష్‌బుక్‌ల పరిశీలనలో ఈ సొమ్ము రూ.కోటి 55 లక్షలకు పెరిగింది. తరకటూరులో గతంలో రూ.35 లక్షల అక్రమాలు చోటుచేసుకున్నట్టు ఫిర్యాదులు అందాయి. ఈ సంఖ్య రూ.78 లక్షలకు పెరిగింది. రశీదు పుస్తకం మాయం చేయడంతో ఈ స్కామ్ బయటపడింది. రుణం చెల్లించిన రైతుల సొమ్ము బ్యాంకులకు జమ కాకపోవడంతో వెలుగులోకి వచ్చింది. తొమ్మిది మంది రైతులు తాము చెల్లించిన సొమ్ము బ్యాంక్‌కు జమకాలేదని అధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ కొనసాగుతోంది. నాగాయలంక సొసైటీలో గతంలో రూ.6 లక్షల సొమ్ము స్వాహా చేశారని ఫిర్యాదు అందింది. అయితే, విచారణలో ఈ సొమ్ము రూ.15 లక్షలకు పెరిగినట్టు తెలుస్తోంది. ముచ్చర్ల సొసైటీలో 11 మంది రైతులు చెల్లించిన రూ.25 లక్షలు బ్యాంకుకు జమ కాలేదు. రుణ లెడ్జర్లలో అక్రమాలు బయటపడ్డాయి. తరకటూరు సహకార సంఘంలో జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతోంది. ఈ విచారణలో రూ.78 లక్షలు మాయమయ్యాయని తెలిసింది.

సూపర్‌వైజర్లు, మేనేజర్ల దృష్టికి రావా..?

సహకార సంఘాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను నెలకోసారి పర్యవేక్షించే సూపర్‌వైజర్ల దృష్టిలోకి ఈ అక్రమాలు వస్తున్నాయా, లేదా అనేది ప్రశ్నగా మారింది. సూపర్‌వైజర్లు తరచూ క్యాష్‌బుక్, లెడ్జర్లు, రశీదులు పర్యవేక్షిస్తూ ఉంటారు. రైతులు కట్టిన రుణాల సొమ్మును దగ్గరలోని కేడీసీసీ బ్యాంకు బ్రాంచిలో చెల్లిస్తుంటారు. ఈ చెల్లింపుల సమయంలో సూపర్‌వైజర్లు, మేనేజర్లు సంతకాలు చేస్తుంటారు. వీరు సహకార సంఘ కార్యదర్శులు సమర్పించే నివేదికలపై గుడ్డిగా సంతకాలు పెడుతున్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. తరకటూరు సొసైటీలో జరిగిన అవినీతిలో సొసైటీ కార్యదర్శి సమర్పించిన రుణ లెడ్జర్‌పై సూపర్‌వైజర్లు, మేనేజర్ల సంతకాలు కూడా ఉన్నాయి. ఆ తరువాత లోను లెడ్జర్ ఓపెన్ చేసినట్టు కంప్యూటరీకరణ వల్ల తెలిసింది. దీంతో సహకార సంఘ కార్యదర్శులతో పాటు సూపర్‌వైజర్లు, మేనేజర్లు కూడా సంతకాలు పెట్టి కొన్ని అక్రమాల్లో ఇరుక్కుపోయారు. సహకార సంఘ కార్యదర్శులపై సివిల్‌తో పాటు క్రిమినల్ చర్యలు కూడా తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సూపర్‌వైజర్లు, మేనేజర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది.

రైతులు రశీదులు చెక్ చూసుకోవాలి

జిల్లాలోని సహకార సంఘాలన్నింటినీ కంప్యూటరీకరించాం. రైతులు చెల్లించే ప్రతి ఒక్క రూపాయికి కంప్యూటర్ రశీదు ఇస్తున్నారు. అయితే, ఆ రశీదుపై సొసైటీ ముద్ర, సహకార సంఘ కార్యదర్శి లేదా సీఈవో సంతకాలు చేయించుకోవాలి. గతంలో ఫోన్‌పే ద్వారా రుణాలు చెల్లించేవారు. ఇప్పుడు ఆ అవకాశం లేదు. అక్రమాలు జరగకుండా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రైతులు చెల్లించిన సొమ్ముకు వెంటనే విధిగా రశీదు తీసుకోవాలి.

- ఏ.చంద్రశేఖరరెడ్డి, జిల్లా సహకార శాఖాధికారి

రౌడీచీటర్లు

(3వ పేజీ తరువాయి)

232 నుంచి ఆ సంఖ్య స్వల్పంగా తగ్గి 229కు చేరింది. అవనిగడ్డ సబ్ డివిజన్‌లో 214 నుంచి 251కు చేరింది. రౌడీషీటర్లతో పాటు సస్పెక్ట్ షీటర్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అయితే, కేడీలు, డెకాయిట్ల సంఖ్య మాత్రం స్థిరంగా ఉంది.

ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్

ప్రతివారం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తూ వారి ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎస్పీ ఆర్.గంగాధరరావు చెబుతున్నారు. అయితే, ఇటీవల కాలంలో పెరిగిపోతున్న గంజాయి కేసులు, పోక్సో కేసులను నియంత్రించేందుకు నిందితులపై రౌడీషీట్లు తెరిచి దగ్గరగా గమనిస్తున్నామంటున్నారు. అందువల్లే రౌడీషీటర్ల సంఖ్య కొంతమేర పెరిగిందని, కానీ నేరాలు అదుపులోనే ఉన్నాయని చెబుతున్నారు. అయితే, రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని పేర్కొన్నారు. వీరిలో కొంతమంది వివిధ కేసుల్లో జైల్లో ఉండగా, మరికొందరు దూరప్రాంతాలకు పనుల నిమిత్తం వెళ్లారని అంటున్నారు. జిల్లాలోని రౌడీషీటర్లను మాత్రం ప్రవర్తన మార్చుకునేందుకు అవకాశం ఇస్తూ, తరచూ కౌన్సెలింగ్‌కు పిలుస్తున్నామని చెప్పారు. పోక్సో కేసుల్లో అరెస్టైన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వారు జైలు నించి వచ్చాక నిరంతర నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలాగే, గంజాయిని పూర్తిగా నియంత్రించాలని ప్రభుత్వం నిర్ణయించటంతో ఆ కేసుల్లో అరెస్టైన వారు జైలు నుంచి వచ్చాక కూడా కదలికలపై కూడా నిఘా పెడతామన్నారు.

గత ప్రభుత్వంలో కేసులే..

గత ప్రభుత్వంలో రాజకీయ నాయకుల ప్రోద్బలంతో కొంతమంది యువత విచ్చలవిడిగా నేరాలకు పాల్పడ్డారు. బాధితులు ఫిర్యాదు చేసినా రాజకీయ నాయకుల జోక్యంతో కేసులు పెండింగ్‌లో ఉండిపోయాయి. ప్రభుత్వం మారటంతో బాధితులు తిరిగి కేసులు పెట్టడంతో వాటన్నింటినీ పోలీసులు తిరగతోడుతున్నారు. అప్పట్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన వారిపై షీట్లు తెరుస్తున్నారు. వారందరినీ వారం వారం పోలీస్ స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు వారి ప్రవర్తనపై నిఘా పెడుతున్నారు.

కన్నీటితో కడలిలోకి..

(3వ పేజీ తరువాయి)

సముద్రంలో కలుస్తోంది. గత ఏడాది వచ్చిన వరదలకు ఏకంగా 840 టీఎంసీల నీరు సముద్రం పాలైంది. ఇలా ఏటా వందలకొద్దీ టీఎంసీల నీరు వృథాగా పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. 2002లో బ్యారేజీ నుంచి అత్యధికంగా 1,200 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలిసింది.

మినీ బ్యారేజీల మాటేంటి?

ఎగువ ప్రాంతంలో వర్షాలు కురిసినా, వాగులు, వంకలు పొంగినా, ప్రాజెక్టులు నిండినా ప్రకాశం బ్యారేజీ వద్దకు వరద వస్తుంది. ఇలా వచ్చిన వరద నీటిని ఒడిసి పట్టడానికి, దిగువన నీటి నిల్వలు పెంచడానికి మినీ బ్యారేజీలు నిర్మించాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రకాశం బ్యారేజీకి దిగువన, పెనమలూరు మండలం చోడవరం వద్ద బెలూన్ బ్యారేజీ నిర్మించాలని సంకల్పించింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ సర్కార్ ఆ సంకల్పానికి సమాధి కట్టేసింది. బెలూన్ బ్యారేజీ ప్రతిపాదనను పక్కన పెట్టేసి కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. బ్యారేజీకి 12 కిలోమీటర్ల దిగువన చోడవరం దగ్గర, 60 కిలోమీటర్ల దూరంలో శ్రీకాకుళం వద్ద రెండు మినీ బ్యారేజీలు నిర్మించాలని తలపెట్టింది. ఈ రెండింటికీ మంత్రివర్గంలో ఆమోదం కూడా తెలిపింది. తర్వాత చోడవరం వద్ద నిర్మించే మినీ బ్యారేజీకి మాత్రమే పాలనాపరమైన అనుమతి ఇచ్చింది. ఒక్కో బ్యారేజీలో 4.5 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునేలా సామర్థ్యాన్ని నిర్దేశించింది. ఒక్క అడుగు ముందుకు వేయలేదు. కూటమి ప్రభుత్వంలో అయినా మినీ బ్యారేజీలకు మోక్షం కలిగిస్తుందా, లేదా.. అని జిల్లావాసులు ఎదురుచూస్తున్నారు.

నీరంతా వృథా..

(3వ పేజీ తరువాయి)

ఐనంపూడి కాల్వల ద్వారా సాగునీరు అందాల్సి ఉంది. కంకిపాడు వద్ద ప్రధాన కాల్వలో తూడు, నాచు పెరిగిపోయాయని, వాటిని తొలగించే పనులు కొద్దిరోజులుగా చేస్తుండటంతో ఈ ప్రాంతాలకు నీటి విడుదలను తగ్గించామని అధికారులు చెబుతున్నారు. పదిహేను రోజులుగా బీమనది, ఐనంపూడి పంటకాల్వలకు నీటి విడుదలను నిలిపివేయడంతో పంట పొలాలు నెర్రెలిచ్చి వెక్కిరిస్తున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. రెండు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని చెప్పడమే తప్ప.. ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు ఖర్చుచేసి వరిసాగు చేశామని, పొలాలు నెర్రెలు ఇచ్చేంతగా ఎండిపోయినా అధికారులు తమగోడును వినడం లేదని పెడనగల్లు నీటిసంఘం అధ్యక్షుడు యద్దనపూడి రాజశేఖర్, రైతులు వాపోతున్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి శుక్రవారం సాయంత్రం 1.89 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	105, 113, 124
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 475

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా వుండాలి



ఉంగుటూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధులపట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఆరోగ్యపరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సరైన అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి(డీఎంవో) డాక్టర్ బి.రామారావు ఆరోగ్యసిబ్బందికి సూచించారు. మండలంలోని పెదఅవుటపల్లి, ఆత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను(పీహెచ్‌సీలు) శుక్రవారం ఆయన సందర్శించారు. ఆత్కూరులో ఫ్రైడే-డ్రైడే ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ కరీముల్లా మొహీనుద్దీన్, డాక్టర్ జితేంద్రకుమార్, వెంకటరాజురాయుడు, హెచ్ఎస్‌లు నాగమల్లేశ్వరరావు, జి.చంద్రశేఖర్, ఎంపీహెచ్ఈవోలు జీవకాంత్‌రాజు, జి.రత్నబాబు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



ముస్తాబాదలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 1.09 లక్షల మంది వితంతువులకు స్పౌజ్ పింఛన్లను ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ముస్తాబాదలో శుక్రవారం ఉదయం కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పింఛన్‌లను నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులను, స్థానికులను ఆప్యాయంగా పలకరించిన యార్లగడ్డ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేమ రాధాకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ మేడేపల్లి రమ, బోడపాటి రవికుమార్, కడియాల రాజశేఖర్, పాలడుగు మల్లికార్జునరావు, పాటిబండ్ల కిరణ్ కుమార్, కోనేరు రామమణి, జనసేన నాయకులు చిమట రవివర్మ, ఎంపీడీవో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



బాపులపాడు ఇందిరానగర్‌లో..

హనుమాన్‌జంక్షన్ : అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్పౌజ్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం బాపులపాడు ఇందిరానగర్‌లో నేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, చిన్నాల లక్ష్మీనారాయణ, తోట మురళీధర్, గార్లపాటి రాజేశ్వరరావు, కర్రా ప్రసాద్ పాల్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



రంగన్నగూడెంలో..

హనుమాన్‌జంక్షన్‌రూరల్: జీవిత భాగస్వామిని కోల్పోయిన మహిళలకు ఆర్థికంగా అండగా నిలబడేలా కూటమి ప్రభుత్వం స్పౌజ్ పెన్షన్లను అందజేయడం వారి ఆర్థిక ఆసరా అని ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమావరప్రసాద్, వేడిరెడ్డి పాపారావు, ఆర్నేపల్లి సూరిబాబు, కలపాల రాధాకృష్ణమూర్తి, చింతల వెంకట శివ అప్పారావు తదితర నాయకులు వేర్వేరు కార్యక్రమాల్లో అన్నారు. బాపులపాడు మండల వ్యాప్తంగా మంజూరైన 226 స్పౌజ్ పెన్షన్లను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి చంద్రకాంత్, కలపాల కుమార్, విజయానంద్, యనమదల సుధాకరరావు, చలసాని శ్రీనివాస్, జాస్తి భూపతిరావు, వడ్లమూడి ప్రసాద్, బెజవాడ కృష్ణారావు, భీమవరపు పాండురంగారావు, గండి శ్రీను, కొండపల్లి వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు, భవానీశంకర్, దోనవల్లి రామారావు, పాల్గొన్నారు.



యనమలకుదురులో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

చంద్రబాబుతోనే పండుటాకులకు భరోసా : బోడె

పెనమలూరు : ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే పండుటాకులకు తమ జీవితాల మీద భరోసా ఉంటోందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. శుక్రవారం యనమలకుదురు, తాడిగడపల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. గత సైకో ప్రభుత్వంలో వృద్ధులకు వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్ల పట్టిందని, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీ ఇచ్చిన విధంగా వెయ్యి పెంచి పింఛన్లు పంపిణీ

పండగలా పింఛన్లు

• ఎన్టీఆర్ స్పౌజ్ పింఛన్ల పంపిణీతో లబ్ధిదారుల కుటుంబాల్లో వెల్లివిరుస్తున్న ఆనందం



పోరంకి బీజేఆర్ నగర్‌లో ..

చేస్తున్నామని తెలిపారు. దీంతో పండుటాకుల ముఖంలో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెలగపూడి శంకరబాబు, అనంతనేని ఆజాద్, శొంఠి శివరాంప్రసాద్, తాడిశెట్టి వీరాస్వామి, పాదాల ప్రభాకర్, బలగం నాగరాజు, మల్లంపాటి విజయలక్ష్మి, నర్రా చంటి, బోడె సురేంద్ర, రాజబాబు, యేనుగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● వివిధ సమస్యలతో బాధపడుతున్న నలుగురు మహిళలకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రెండు లక్షల విలువైన ఎల్వోసీలను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అందజేశారు. పోరంకి టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో లింగాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

● పోరంకి బీజేఆర్ నగర్‌లో యువనేత బోడె వెంకట్రాం, తాడిగడప మునిసిపాలిటీ కానూరు రెండవ క్లస్టరు పరిధిలో తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్రలు వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. వారివెంట వడ్లమూడి శుభశేఖర్, ద్రోణవల్లి సుబ్బారావు, దోనేపూడి రవికిరణ్, మాదాసు రామకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పెనమలూరులో క్లస్టరు ఇన్‌చార్జి మారుపూడి ధనకోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్‌లు పాల్గొన్నారు. తోటకూర ఉదయభాస్కర్, కలపాలశ్రీధర్, సంగెపు రంగారావు, అబ్దుల్‌సలాం, ఇర్ఫాన్‌బాషా, మాబు సుబాని, ముసునూరు శ్రీనివాసరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, గూడవల్లి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కానూరు : కానూరులో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పంపిణీ చేశారు. తాడిగడప మున్సిపల్ కమిషనర్ షేక్ నజీర్‌తో పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

● కానూరు కామయ్యతోపు ప్రాంతంలో శుక్రవారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లు పంపిణీ చేశారు. దీనితోపాటు స్పౌజ్ పింఛన్‌లు కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరవుతాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈడుపుగల్లులో..

కంకిపాడు : కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష మంది వితంతువులకు కొత్తగా పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని మాజీ ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. మండలంలోని ఈడుపుగల్లులో ఏర్పాటు చేసిన కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిపాటి ఇందిర, కిలారు శ్రీను, చింతా కిరణ్ కుమార్, షేక్ షకార్, పందిపాటి సుధాకర్, గరికిపాటి రవికిషోర్, అనుమోలు రామకృష్ణ పాల్గొన్నారు. కంకిపాడులో పులి శ్రీనివాసరావు, చిట్టూరి నాగేశ్వరరావు, కొండా నాగేశ్వరరావు, బొర్రా వెంకట్, వీరంకి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. పునాదిపాడులో తెలుగురైతు జిల్లా కార్యదర్శి మద్దాలి సాయిబాబు, కవిరి సంజీవరావు, పూర్ణచంద్రరావు, జంపన వెంకటేశ్వరరావు, ముసబోయిన లక్ష్మి, వరప్రసాద్ పాల్గొన్నారు. కోలవెన్నులో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ చిన్ని, ఈవో శ్రీనివాసరావు, పార్టీ నాయకులు తుమ్మల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు : పింఛను తీసుకుంటూ చనిపోయిన వారి భార్యలకు మరుసటి నెల నుంచి పింఛను పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని చంద్రబాబు నెరవేర్చుతున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు 17వ వార్డులో కొత్తగా మంజూరైన వితంతువులకు శుక్రవారం పింఛను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు రాజులపాటి ఫణికుమార్, నజీర్, ఆరేపల్లి నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు. 16వ వార్డులో మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, ఆరేపల్లి సుబ్బారావు, చలపాటి శ్రీను బాలకృష్ణ, వెంకటేశ్వరరావు లబ్ధిదారులకు వితంతు పింఛన్లు పంపిణీ చేశారు.

● ముదనూరులో కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లను సర్పంచ్ వెంకటనాగలక్ష్మి, శివాలయ మాజీ చైర్మన్ పాలడుగు బాలాజీ, మాజీ సర్పంచ్ జ్ఞానశేఖర్, పాలడుగు భాస్కర్ ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్, యెనిగళ్ల కుటుంబరావు, వసంతకుమార్ పలువురు పార్టీ నాయకులు మండల పరిధి గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేశారు.



కానూరు కామయ్యతోపు ప్రాంతంలో..



ఉయ్యూరు 17వ వార్డులో..



న్యాయవాది కేవీ రమణకు కేకు తినిపించి సత్కరిస్తున్న కేవీఆర్ కిషోర్

ఘనంగా న్యాయవాది
కేవీ రమణ జన్మదిన వేడుకలు

గన్నవరం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ న్యాయవాది కలపాల వెంకట రమణ జన్మదిన వేడుకలను అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ పొట్లూరు బసవరావు మాట్లాడుతూ, ఎప్పుడు ప్రజాసేవలో ఉండే రమణ తన పుట్టినరోజు నాడు పేద ప్రజలకు సాయం చేసి అండగా నిలిచారన్నారు. తన తల్లి రిటైర్డ్ టీచర్ ఝాన్సీ లక్ష్మీబాయి ట్రస్ట్ పేరున 50 మంది సింగిల్ పేరెంట్ విద్యార్థులకు చదువుకు ఒక్కొక్కరికి రూ.3 వేలు అందజేసినట్లు చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉన్న అనాథ శరణాలయాలకు, వృద్ధాశ్రమాలకు దుస్తులు, పండ్లు, బియ్యం, పంపిణీ చేసి, పేద విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. కేవీఆర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కేవీఆర్ కిషోర్, జాస్తి వెంకటేశ్వరావు, కంచర్ల మురళీ, జాస్తి శ్రీధర్ బాబు, ముల్పూరి ధన కోటేశ్వరరావు, నర్రా నారాయణ, మండవ అన్వేష్, మేడసాని శ్రీనివాస్ చౌదరి, నందమూరి శ్రీనివాస మురళీకృష్ణప్రసాద్, మాదు నాగరాజు, నిడమర్తి బుజ్జారావు, ముల్పూరి శివరామకృష్ణ, కొండేటి ఏడుకొండలరావు, రెడ్డి రామకృష్ణ, రాజులపాటి శ్రీనివాసరావు, శొంఠి కిషోర్, సీహెచ్ చందు, చెన్నా రావు, ఎం జాన్ కేవీ రమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



కేవీ రమణ తో కలిసి కేక్ చేస్తున్న పొట్లూరి బసవరావు



స్వామి వారి ధ్వజస్తంభం ఊరేగింపులో పాల్గొన్న మన్మధరావు

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జెండా పండుగ

కంకిపాడు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఈడుపుగల్లులో వీర బ్రహ్మేంద్ర స్వామి జెండా పండుగ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ముసునూరు బాల మన్మధరావు, శ్రీలక్ష్మీ దంపతులతో పార్వతీ సమేత కామేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ధ్వజస్తంభం ఆవిష్కృతమైన విధానాన్ని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవినేని రాజా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఉప్పలూరు చైర్‌పర్సన్ పడవలకు సత్కారం

కంకిపాడు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఉప్పలూరు పీఏసీఎస్ చైర్మన్ పడవల మధుసూదనరావును ఉప్పలూరులోని శ్రీ భద్రవతి సమేత శ్రీ భావనరుషి స్వామి దేవస్థానం కమిటి సభ్యులు, పద్మశాలి ఇంటర్ నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గద్దె శ్రీధర్, వెంగల రామకృష్ణ, శంకర్, గణపవరపు శ్రీను, వెంగల ఉమేష్, మేలిమి వెంకటేష్, పెద్ది అమరలింగేశ్వరరావు, పెద్ది నాగభూషణం, కుక్కటపు వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సర్వే

విజయవాడ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలే లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ పనితీరుపై శుక్రవారం అధికారులు నున్నలో సర్వే నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటర్ వి. సందీప్ ఆధ్వర్యంలో గ్రామంలోని జడ్పీ హైస్కూల్, హెల్త్ సెంటర్‌లతో పాటుగా పలు చోట్ల పారిశుధ్య నిర్వాహణను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి. విగ్గిన్స్, డిప్యూటీ ఎంపీడీవో ఎంవీడీ ప్రసాద్, కార్యదర్శి సురేష్‌బాబు పాల్గొన్నారు.

లారీ ఢీ కొని డ్రైవర్ మృతి

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బైపాస్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో కోనసీమ జిల్లా రామచంద్రాపురం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కోసూరి శ్రీనివాసరావు (45) మృతి చెందాడు. ఎస్సై వి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి ఏలూరు వైపు వెళ్తున్న వీఆర్ఎల్ పార్శిల్ వాహనాన్ని రోడ్డు మార్జిన్‌లో నిలబెట్టి ఆ వాహనం డ్రైవర్ కోసూరి శ్రీనివాసరావు టైర్లు చెక్ చేసుకుంటుండగా వెనుక నుంచి వచ్చిన మరో లారీ ఢీ కొంది. ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందాడు.

గంజాయితో వచ్చిన వ్యక్తి అరెస్టు

ఉయ్యూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : బావమరుదులను చట్టం ముందు నేరచరితులుగా చూపించాలని చివరకు వారే దొరికిపోయి పోలీసులకు చిక్కి ముద్దాయిలుగా నిలిచిన సంఘటన కాటూరులో చోటు చేసుకుంది. ఉయ్యూరు రూరల్‌ఎస్సై కె.సురేశ్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు వ్యక్తులు గంజాయి రవాణా చేస్తున్నట్టు అందిన సమాచారం అందింది. ఈ మేరకు సిబ్బందితో కలిసి గురువారం రాత్రి కాటూరు వెళ్లేసరికి ఒకడు పరారుకాగా రెండవ వ్యక్తిని పట్టుకుని విచారించగా విజయవాడ కలెక్టర్ ఆఫీసులో పని చేస్తున్న మద్దెల గోపిగా గుర్తించినట్టు తెలిపారు. కాటూరులో ఉంటున్న తన బావమరుదులపై కక్ష సాధించేందుకు వారి ఇంటివద్ద గంజాయి ఉంచి కేసులో ఇరికించాలన్న ఉద్దేశంతో తన తమ్ముడు మద్దెల సూరితో కలసి గంజాయి తీసుకువస్తుండగా దాడిచేయడంతో గోపి తన వద్ద ఉన్న కొంత గంజాయితో పరారయ్యాడు. సూరి పట్టుబడగా అతని వద్ద నుంచి ఒక కేజీ గంజాయి స్వాధీన పరుచుకుని శుక్రవారం కోర్టులో హాజరుపరచినట్టు ఎస్సై తెలిపారు.

గడ్డిమందు తాగిన బాలుడి మృతి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : బండారుగూడెంకు చెందిన అలుగుల జోజి చిన్నకుమారుడు సుశాంత్ పామర్రులోని సంక్షేమ హాస్టల్‌లో ఉంటూ 9వ తరగతి చదువుకుంటున్నాడు. హోమ్‌సిక్ హాలిడేస్‌కు ఇంటికి వచ్చిన కుమారుడిని తిరిగి బడికి వెళ్లమని తల్లిదండ్రులు చెప్పడంతో వెళ్లనని ఒత్తిడి చేస్తే పోలవరం కాలువలో దూకుతానని బెదిరించాడు. దీంతో భయపడిన తల్లిదండ్రులు తమతో పాటే వ్యవసాయ పనులకు తీసుకువెళుతూ కాపాడు కుంటున్నారు. ఈ క్రమంలో సోమవారం తండ్రితో పాటు గడ్డికోసేందుకు పొలానికి వెళ్లిన సుశాంత్ అక్కడే ఉన్న కలుపు(గడ్డి) మందును తాగేశాడు. అంబులెన్స్ సాయంతో పిన్నమనేని సిద్ధార్థ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న సుశాంత్ శుక్రవారం ఉదయం మృతి చెందినట్టు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం
వైస్ చైర్మన్‌గా కేవీఆర్ కిషోర్



గన్నవరం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్) వైస్ చైర్మన్‌గా కృష్ణాజిల్లా గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే వీఆర్ కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి. కొండూరులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సభ్యులు కిషోర్‌ని వైస్ చైర్మెన్‌గా ఎన్నుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉయ్యూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : కాటూరు, నందమూరు సబ్‌స్టేషన్ల పరిధిలో 33 కేవీ కొత్త లైన్ల ఏర్పాటు పురస్కరించుకుని ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ డి.కృష్ణనాయక్ తెలిపారు.

స్మార్ట్‌మీటర్ల బిగింపును వ్యతిరేకించాలి

ఉంగుటూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోపిడీ చేసేందుకు పూనుకుంటున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల చర్యలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని ప్రజావేదిక కన్వీనర్ అజ్మీర వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల బిగింపు, ట్రూఅప్ చార్జీల పేరుతో జరిగే దోపిడీపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజావేదిక ఆధ్వర్యంలో నాయకులు గురువారం మండలంలోని తేలప్రోలులో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు మాగంటి సాంబశివరావు, భీమవరపు సుబ్బారెడ్డి, బలరాం, చందు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ తిరుపతమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలి

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీ తిరుపతమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. పాత గన్నవరంలోని లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో శ్రావణమాస రెండవ శుక్రవారం ఉత్సవాలను తొలుత అఖండ దీపారాధనతో జాస్తి ఫణిశేఖర్, శ్రీవాణి దంపతులు ప్రారంభించారు. ఎన్నారై కొమ్మ రామ్మోహనరావు, శేషగిరి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక పూజలు చేశారు. . మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, తహసీల్దారు కేవీ శివయ్య దంపతులు విశేష పూజలు చేశారు. వారికి శేష వస్త్రాలను ఆలయ కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ అందజేశారు.

● లక్ష్మీ తిరుపతమ్మ వార్షిక సంబరం అంగరంగ వైభవంగా శుక్రవారం జరిగింది. ఎడ్ల బండిపై పలువురు దేవుళ్ల ప్రతిమలతో పోటా పోటీగా ప్రభ బండ్లను అలంకరించారు. తొలుత యాదవుల రామాలయంలో యాదవుల సంఘాల నాయకుడు చిమట గంగాధర్, జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ చిమట రవివర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొబ్బరికోయ కొట్టి ప్రభ బండిని ప్రారంభించారు. మధు, పవన్, లీలాసాయి, గోపి, గణేష్, రమేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.



కళావేదికను ప్రారంభించి నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ముస్తాబాద జడ్పీ స్కూల్లో కళావేదిక ప్రారంభం

మండలంలోని ముస్తాబాద జడ్పీహైస్కూల్‌లో 1985-86 పదవ తరగతి విద్యార్థులు రూ.6.50 లక్షలతో కళావేదికను నిర్మించగా శుక్రవారం ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. హెచ్ఎం ఎస్.నాగవేణి, సర్పంచ్ వేము రాధాకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు ఏఈ రాణి, గుడివాడ డీవైఈవో కొండా రవికుమార్, రిటైర్డ్ హెచ్ఎం ఎంవి సుబ్బారావు, పూర్వ విద్యార్థులు కొడాలి శ్రీనివాసరావు, కందిమళ్ళ శ్రీనివాసరావు, హుస్సేన్, గంగవరపు చిన్ని తదితరులు పాల్గొన్నారు.



కాజ్‌వే కొట్టుకుపోవడంతో నాటు పడవపై వెళుతున్న పాత ఎడ్లంక ప్రజలు

వరదకు కొట్టుకుపోయిన కాజ్‌వే

● బాహ్యప్రపంచంతో

పాత ఎడ్లంకకు తెగిపోయిన సంబంధాలు

అవనిగడ్డ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానది వరదల కారణంగా అవనిగడ్డ మండలంలోని దీవి గ్రామమైన పాత ఎడ్లంక గ్రామానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఐదేళ్లగా వరదల కారణంగా గ్రామానికి వెళ్లే రహదారి కొట్టుకుపోవటంతో అనునిత్యం నది దాటి అవతలి ఒడ్డుకు చేరేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎన్ఆర్ఐ, నియోజకవర్గ టీడీపీ నాయకులు బొబ్బా గోవర్ధన్ రూ.2.50 లక్షలతో మట్టి కాజ్‌వేను నిర్మించారు. ఆ కాజ్‌వేపై నుంచే ప్రజలు రాకపోకలు సాగిస్తుండగా, శనివారం ఉదయం వరద నీటి తాకిడికి కాజ్‌వే కొట్టుకుపోవటంతో గ్రామానికి ఉన్న రహదారి మార్గం పోయింది. దీంతో ప్రజలు నాటు పడవల్లోనే ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఎడ్లంక గ్రామంలో వరద తీవ్రత కారణంగా ప్రజలు నదిలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ గ్రామంలో ప్రత్యేకంగా పికెట్ ఏర్పాటు చేశారు. వైద్యఆరోగ్యశాఖ అధికారులు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. వరదలు తగ్గాక అయిన గ్రామానికి వంతెన నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆధునిక వైద్య సేవలను అందించాలి

● మూడు రోజుల నెఫ్రాలజీ సదస్సు ప్రారంభోత్సవంలో ఎన్టీఆర్ వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్



నెఫ్రాలజీ సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న వీసీ డాక్టర్ చంద్రశేఖర్

లబ్బీపేట,అగస్టు 1 ఆంధ్రజ్యోతి): ఆధునిక వైద్య విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ప్రజలకు మరింత సేవలందించాలని ఎన్టీఆర్ యునివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ 44వ వార్షిక సదస్సు నగరంలోని ఎస్.ఎస్ కన్వెన్షన్‌లో శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే సదస్సును ఎన్టీఆర్ హెల్త్ యునివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ డి.శ్రీహరిరావు, ప్రఖ్యాత నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న జ్యోతి వెలి గించి ప్రారంభించారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆధునిక వైద్య చికిత్సా విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఔషధాలపై అవగాహన పెంపొందించుకునేందుకు సదస్సు చక్కటి వేదికగా నిలుస్తుందన్నారు. డాక్టర్ శ్రీహరిరావు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన సదస్సును నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ నెఫ్రాలజిస్టు సొసైటీకి అభినందనలు తెలిపారు. నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో నెఫ్రాలజీ చికిత్సను అందించేందుకు, ఆధునిక వైద్య చికిత్సలకు సంబంధించి వైద్యులు నైపుణ్యం పెంపొందించుకునేందుకు సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. ఐఎస్ఎన్ సదరన్ చాప్టర్ వార్షిక సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జి. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పరిశీలిస్తున్న డీఈవో యూవీ సుబ్బారావు

డీఈవో ఎస్‌కేఆర్‌ఎంఆర్‌ఎంసీ హైస్కూల్ తనిఖీ

విజయవాడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని సూర్యారావుపేట ఎస్‌కేఆర్‌ఎంఆర్‌ఎంసీ హైస్కూల్‌ను జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతికి సంబంధించిన సిలబస్ ఎంత వరకు అయింది, విద్యార్థుల నోట్‌బుక్స్, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. అనంతరం అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

ప్రతి ఇంటి నుంచి వ్యాపారవేత్త లక్ష్యంగా ర్యాంప్

విజయవాడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : వ్యాపార అభివృద్ధికి సేవా సంస్థలు/వ్యకుల ఎంపిక కోసం ర్యాంప్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్టు జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఆర్.వెంకటరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్త రావాలన్న ముఖ్యమంత్రి నినాదంతో ర్యాంప్ విజయవంతంగా నిర్వహించామన్నారు. రుణాలు తీసుకుని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్న వారికి లాభాలు రావాలని ఆశిస్తున్నామన్నారు. విజయవాడ, ఏఎల్ఈఏపీ ఛైర్‌పర్సన్ కె.కనకదుర్గ మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా సంస్థ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తుందన్నారు. అందరి సహకారంతో సంస్థ విజ యం సాధించాలని, ప్రతి మహిళ కృషి చేస్తేనే సాధ్యమవుతుందని కనకదుర్గ పేర్కొన్నారు. అజయ్‌బాబు మాట్లాడుతూ, ఎంపికైన బీడీఎస్ ప్రొవైడర్లను రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ యూనిట్లకు వ్యాపార అభివృద్ధి సేవలు అందించేందుకు సిద్ధం చేస్తామన్నారు.

గుంటూరు జిందాల్‌కు రోజుకు 80 టన్నుల చెత్త

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం డంపింగ్ యార్డు నుంచి ఇకపై గుంటూరు జిందాల్‌కు రోజుకు 80 టన్నుల చెత్త పంపించేందుకు అవకాశం ఏర్పడిందని టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. మచిలీపట్నం నగర పాలక సంస్థకు వచ్చిన కంపాక్ట్ వాహనాలను గోపీచంద్ పరిశీలించారు. ప్రస్తుతం మూడు చిన్న కంపాక్ట్ వాహనాలు ఉన్నాయని, ఈ మూడు వాహనాల కెపాసిటీ 20 టన్నులన్నారు. నూతనంగా వచ్చిన రెండు 30 టన్నుల వాహనాలతో రోజుకు 80 టన్నుల చెత్తను జిందాల్‌కు పంపగలమన్నారు. 2024 అక్టోబరు 2న చంద్రబాబు డంపింగ్ యార్డును సందర్శించి చెత్తను తొలగిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు అదనంగా మంత్రి కొల్లు రవీంద్ర రెండు 30 టన్నుల కంపాక్ట్‌లను తీసుకుని వచ్చారన్నారు.

రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన అధ్యక్షుడు వేమూరి రామకృష్ణారావు మృతి



రామకృష్ణారావు (ఫైల్)

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు, మచిలీపట్నం బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు వేమూరి రామకృష్ణారావు (80) శుక్రవారం బందరులో కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫెడరేషన్ స్టేట్ సెక్రటరీగా పనిచేశారు. ప్రముఖ సినీ నటులు ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్‌బాబు వంటి వారితో వ్యక్తిగత పరిచయాలున్నాయి. రామకృష్ణారావు మృతికి మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, బ్రాహ్మణ సంఘ నాయకులు ఏఆర్‌కె మూర్తి, పి.వి. ఫణికుమార్, ఆడిటర్ కేతవరపు శివకుమార్, గొర్రెపాటి గోపీచంద్, లోగిశెట్టి వెంకట స్వామి, బచ్చుల అనిల్‌కుమార్ తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఆటో మ్యుటేషన్ విప్లవాత్మకం

● పారదర్శకంగా రిజిస్ట్రేషన్ సేవలు

● సమయం, డబ్బు ఆదా : కలెక్టర్ లక్ష్మీశ



గాంధీనగర్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆటో మ్యుటేషన్‌ను ప్రారంభించి ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

కలెక్టరేట్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఆటో మ్యుటేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకమయ్యాయని, ఇదో విప్లవాత్మకమైన మార్పు అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో శుక్రవారం ఆటో మ్యుటేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. కలెక్టర్ లక్ష్మీశ, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ ప్రక్రియను పరిశీలించారు. నగరంలోని చిట్టినగర్‌కు చెందిన నంబూరు సామ్రాజ్య లక్ష్మి కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ ఆస్తి రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్ ప్రక్రియను పరిశీలించారు. అరగంటలోపే ఆటో మ్యుటేషన్ ప్రక్రియ పూర్తికావడంతో ఇరు పార్టీలు ప్రభుత్వ సేవల్లో వేగంపై ఆనందం వ్యక్తం చేశాయి. కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్ర లబ్దిదారుకు మ్యుటేషన్ సర్టిఫికెట్ అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడారు. కొత్త విధానంలో ఒకేరోజు ఒకేచోట చాలా తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణం మ్యుటేషన్ జరుగుతుందన్నారు. ఆటో మ్యుటేషన్ వల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని, రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే మ్యుటేషన్ జరిగిపోతుందన్నారు. డాక్యుమెంటేషన్ వర్క్ తగ్గడమే కాకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందుతున్నాయన్నారు. రిజిస్ట్రేషన్, మున్సిపల్ శాఖల డేటాబేస్ అనుసంధానంతో సరళీకృత సేవలు లభిస్తాయన్నారు. సేవలపై ప్రజలకు విశ్వాసాన్ని, సంతృప్తి స్థాయిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆటో మ్యుటేషన్ మంచి ఉదాహరణ అన్నారు. ఈ విధానాన్ని అందుబాటులో తెచ్చిన గౌరవ ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

ఆటో మ్యుటేషన్ డిజిటల్ పాలనలో కీలక మైలురాయి అని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని నాలుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ ఈ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. 64 డివిజన్ల ప్రజలు అవగాహన పెంచుకొని, సద్వినియోగం చేసుకోవాలని ధ్యానచంద్ర కోరారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఎ.రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ వీవీవీ దుర్గాప్రసాద్, సబ్ రిజిస్ట్రార్లు ఎండీ ఆరిఫ్, కె.వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీ-4లో రోజ్ సొసైటీ సైతం..

● బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిన ప్రతినిధులు



కలెక్టర్ లక్ష్మీశను కలిసి పీ-4లో భాగస్వాములవుతామని తెలియజేస్తున్న రోజ్ సొసైటీ ప్రతినిధులు

కలెక్టరేట్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రప్రభుత్వ పేదరిక నిర్మూలన మహాయజ్ఞ పీ-4లో తామూ భాగస్వాములమవుతామని, తమ బాధ్యతగా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని అండగా వుంటామంటూ రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు ముందుకొచ్చారు. సొసైటీ ప్రతినిధులు శుక్రవారం కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ పీ-4 విధానం విశిష్టతను వివరించారు. స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్రప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ-4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని, 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ-4 విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమాజం అండతో ఎదిగిన వారు సామాజిక బాధ్యతగా తిరిగి సమాజానికి ఏదో ఒకటి చేయాలనే గొప్ప ఆలోచనతో బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా ముందుకొస్తున్నారన్నారు. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇప్పటికే 4,279 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చి 33,505 కుటుంబాలను దత్తత తీసుకొన్నారని వివరించారు. పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు రెడ్‌క్రాస్, రోటరీ, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) తదితర సంస్థలూ ముందుకొచ్చాయన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వ పిలుపునకు స్పందించి పీ-4లో భాగమయ్యేందుకు ముందుకొచ్చిన రోజ్ సొసైటీకి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సొసైటీ అడ్వైజరీ ఛైర్‌పర్సన్ డాక్టర్ అడుసుమిల్లి సీతామహాలక్ష్మి, ప్రెసిడెంట్ సూరపనేని ఉషారాణి, సెక్రటరీ ఘంటసాల లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎ.రత్నలక్ష్మి, కంచర్ల శుభ, అట్లూరి సుమబిందు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

● డీఈవో యూవీ సుబ్బారావు



విజయవాడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. పది సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంఈవో, అడిషనల్ ఎంఈవో, ఉర్దూ రేంజ్ సబ్ఇన్‌స్పెక్టర్ తమ పరిధిలోని ఉపాధ్యాయులకు సంబంధించిన దరఖాస్తులను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, అమరావతి జారీ చేసిన ఆర్సీ నెంబర్ ఈఎస్ఈ-02-39036/5/2025-టీఆర్ఎన్‌జీ-సీఎస్ఈ కు ఈనెల 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా పంపించాలన్నారు.

ప్రొ-కబడ్డీ లీగ్ విశాఖలో 29న

లబ్బీపేట(స్పోర్ట్స్), ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): ఏడేళ్ల తరువాత ఏపీకి ప్రొ-కబడ్డీ లీగ్ (పీకేఎల్) తిరిగి రావడం సంతోషదాయకమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైజాగ్ వేదికగా పీకేఎల్ 12వ సీజన్‌లో తెలుగు టైటాన్స్, తమిళ తలైవాస్ జట్ల మధ్య ఈ నెల 29న తొలి మ్యాచ్ జరగనుండడం శుభపరిణామమన్నారు. 2018లో ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా జరిగిన ఆరో సీజన్‌లో క్రీడాభిమానులు, వీక్షకులు అత్యంత అనుభూతి పొందారని, విశాఖలో జరగబోయే 12వ సీజన్ కూడా ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందన్నారు. సరికొత్త అధ్యయంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ సహకరిస్తాయన్నారు. ప్రొ- కబడ్డీ లీగ్‌ను ఏపీలో నిర్వహిస్తున్న నిర్వాహకులకు, అసోసియేట్ పార్టనర్స్, స్పాన్సర్లకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో ఆంజనేయులుకు మూడో ర్యాంకు



కోడూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో కోడూరు మండల పరిధిలోని జరుగువారిపాలెం గ్రామానికి చెందిన జరుగు ఆంజనేయులు అనే యువకుడు జిల్లాలో తృతీయ ర్యాంకును సాధించాడు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాలోని మూడో ర్యాంకు సాధించిన ఆంజనేయులుకు పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

వేగంగా వార్షిక కౌలు అర్జీల పరిష్కారం



రాజధాని రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్

కలెక్టరేట్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : వార్షిక కౌలు అర్జీలను వేగంగా పరిష్కరిస్తున్నామని సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ తెలిపారు రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సీఆర్‌డీఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే శుక్రవారం నిర్వహించారు. 2024-25వ ఏడాది వార్షిక కౌలుకు సంబంధించి రైతులు, భూ యజమానులు తమ అర్జీలను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ అర్జీదారులకు తెలియజేశారు. సాంకేతిక సమస్యలు తదితర కారణాలతో రైతులకు కౌలు ననగదు జమ కానట్లయితే, సాధ్యమైనంత వేగంగా కౌలు నగదు జమయ్యేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఫేజ్-1 కింద రైతులకు ఇప్పటికే కౌలు నగదు జమ చేశామన్నారు. ఫేజ్-2 కింద జమ చేయాల్సిన కౌలు నగదు సాధ్యమైనంత వేగంగా జమ చేస్తామన్నారు. కౌలు అర్జీలకు సంబంధించిన సాంకేతిక సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు సీఆర్‌డీఏ ఐటీ విభాగ సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తున్నారని తెలిపారు. సీఆర్‌డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన ఫిర్యాదులను పరిష్కరించారు. . గ్రీవెన్స్ డేలో 78 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి.సాయి శ్రీనివాస నాయక్, ఎం.శేషిరెడ్డి, పి.పద్మావతి, జి.రవీందర్, జి.భీమారావు, ఏజీ చిన్నికృష్ణ, కె.ఎస్.భాగ్యరేఖ, గ్రీవెన్స్ రిడ్రస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ అక్విజేషన్) ఎన్ఎస్‌వివి వసంతరాయుడు, సీఆర్‌డీఏ సర్వే విభాగ అసిస్టెంట్ డైరక్టర్ జి.పాండురంగారావు రామకృష్ణన్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ జోనల్ జాయింట్ డైరక్టర్ సిహెచ్.మధుసూధనరావు, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాయలసీమ ప్రాజెక్టులను పరిశీలిస్తాం : ఏబీ

గాంధీనగర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : కేవలం రాజకీయం కోసమే కృష్ణానదీ జలాల పంపకం, వాడకం, రిజర్వాయర్ల నిర్మాణాలు తదితర అంశాలను వాడుకుంటున్నారని విశ్రాంత పోలీసు అధికారి, ఆలోచనాపరుల వేదిక నేత ఏబీ వెంటేశ్వరరావు విమర్శించారు. నీటి వాటా పంపకాల విషయమై రాజకీయ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకోవద్దని ప్రజలను కోరారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 4 నుంచి 6 వరకు రాయలసీమ ప్రాంతంలో పర్యటించి, అక్కడ ఇరిగేషన్ ప్రాజెక్టుల స్థితిగతులు, ప్రాజెక్టులకు ఇప్పటి వరకు ఎంత ఖర్చు చేశారు, ఇంకా ఎంత ఖర్చు చేయాలి, ఆయా ప్రాజెక్టులు పూర్తయితే ప్రజలకు ఎంత ఉపయోగం తదితర అంశాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనకు తెలంగాణకు చెందిన నీటిపారుదల రంగ నిపుణులు, రాజకీయ నేతలు రావాలని ఆహ్వానించారు. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టుల నిర్మాణాలు మాత్రమే చేపట్టాలని , కేవలం కాంట్రాక్టర్‌లకు మేలు చేసేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టేందుకు పూనుకోవడం మంచిది కాదన్నారు. ఓట్ల కోసం, కాంట్రాక్టర్ల కోసమో ప్రజల డబ్బును దుర్వినియోగం చేయడం దుర్మార్గమన్నారు. రాయలసీమలో కృష్ణానది నీటిని నిల్వ చేసుకునేందుకు రిజర్వాయర్లను నిర్మించుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. ప్రముఖ సామాజికకార్యకర్త, సంఘం ప్రతినిధి టి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ నెల 4న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ప్రధాన జలాశయం, నల్లమలసాగర్, రెండు సొరంగాల నిర్మాణ ప్రస్తుత పరిస్థితిని సందర్శించడం జరుగుతుందన్నారు. 5న శ్రీశైలం జలాశయం ఆధారంగా నిర్మించిన, నిర్మాణంలో ఉన్న రాయలసీమ ప్రాజెక్టులను, 6న శ్రీశైలం కుడి బ్రాంచి కాలువ (ఎస్సార్బీసీ) ప్రధాన రిజర్వయర్లు, గోరకల్లు, అలగనూరు రిజర్వాయర్, సుంకేశుల ఆనకట్టలను సందర్శించి అనంతరం కర్నూలులో రైతులు, పౌర సంఘాల ప్రతినిధులతో ఆలోచనాపరుల వేదిక ప్రతినిధి బృందం సమావేశం అవుతుందన్నారు. రైతు నేత అక్కినేని భవానీప్రసాద్ పాల్గొన్నారు.



తాడేపల్లిలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజా




టీడీపీలో చేరుతున్న రంగారావుకు పసుపు కండువా కప్పుతున్న ఆలపాటి

ప్రతి హామీ నెరవేర్చిన ధీరుడు చంద్రబాబు

ఘంటసాల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడికే దక్కిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజా) పేర్కొన్నారు. మండల పరిధిలోని తాడేపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ప్రతీ ఇంటింకి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నా యా? లేదా? ప్రభుత్వ పనితీరు ఎలా ఉందని ఆరా తీశారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు సాధ్యం కాదని వైసీపీ గోబెల్ ప్రచారం చేసిందని, అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయగల వ్యక్తి చంద్రబాబే అన్నారు. చంద్రబాబు నాయుడు ఆలోచనలన్నీ రాష్ట్రాభివృద్ధి కోసమే అన్నారు. హైదరాబాద్‌కు దీటుగా అమరావతిని అభివృద్ధి చేసి తీరుతారన్నారు. అట్టడుగు వర్గాలకు అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే పీ-4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. గతం లో జన్మభూమి పథకానికి విశేష స్పందన వచ్చిందని, పీ-4 పథకం కూడా ఆ తరహాలోనే సక్సెస్ అవుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి బలం కార్యకర్తలే అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఎప్పుడు నిలుస్తుందని తెలిపారు. రైతు పక్షపాతి చంద్రబాబు నాయు డు అని, అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం అమలు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు సింగపూర్ పర్యటనపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని, ఆ పర్యటన ద్వారా పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రాభివృద్ధి చేయటానికి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. చేసిన పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉం దని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. తొలుత గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆలపాటి రాజాను టీడీపీ సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ శాలువాతో సత్కరించారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, అయినపూడి భాను ప్రకా ష్, తాడికొండ వెంకటేశ్వరరావు, సూరపనేని శివరామప్రసాద్, యార్లగడ్డ వీరభద్రరావు, పరిశె చలపతి, కర్రా సుధాకర్, దిరిశం బాలకోటయ్య, మేడికొండ విజయ్, గుత్తికొండ వరప్రసాద్, లక్ష్మణ్. కుంపటి చిట్టిబాబు, ఆరుంబాక రవి, కుంపటి ఉదయ్ పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

ఘంటసాల : ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామానికి చెందిన వైసీపీ సానుభూతిపరుడు ఆరిగ రంగారావు టీడీపీలో చేరారు. కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నట్లు రంగారావు తెలిపారు. రంగారావుకు తాడేపల్లిలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు, నేతలు పరుచూరి సుభాష్ చంద్రబోస్, పరిశె చలపతి, తాడికొండ వెంకటేశ్వరరావు, మన్నెం విక్రమారావు, కుంపటి చిట్టిబాబు, గూడపాటి ఏసుదాసు, బోయిన మణి ఉన్నారు.



హెల్మెట్ లేకుండా బైక్‌పై వెళ్తున్న వ్యక్తి.. ఫొటోలో లేని వ్యక్తికి పంపిన చలానా

ట్రాఫిక్ పోలీసుల తకరారు

● కారు ఇంటి వద్ద ఉంటే బైక్ చలానా కట్టాలంటూ ఇబ్రహీంపట్నం వాసికి నోటీసు

విజయవాడ లీగల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి నేరం ఒకరు చేస్తే... ట్రాఫిక్ పోలీసులు శిక్ష మరొకరికి వేసిన సంఘటన ఇది వెలుగుచూసింది. ఇబ్రహీంపట్నంకు చెందిన వ్యక్తికి ఏపీ 16 ఈఎఫ్ 3360 అనే మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారు వుంది. ఈ కారు ఎప్పుడూ ఆయన ఇంటిలోనే వుంటుంది. ఎక్కువగా ఆయన బైక్‌నే ఉపయోగిస్తారు. అయితే ట్రాఫిక్ పోలీసులు జూన్ 20న ఆయనకు బైక్‌పై వెళ్తూ హెల్మెట్ పెట్టుకోలేదంటూ చలానా పంపారు. దీనికి రూ.1035 జరిమానా చెల్లించాలని అందులో పేర్కొన్నారు. చలానాలో వున్న ఫొటోలో ఈయనది కాకపోవడం గమనార్హం.

బైక్‌పై వున్న వ్యక్తికి హెల్మెట్ లేదు. పోలీసులు మాత్రం ఆయన కారు నెంబరును ఉదహరిస్తూ హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసినందున జరిమానా చెల్లించాలని పేర్కొన్నారు. బైక్ వున్న వ్యక్తి ఏపీ 16 ఎఫ్ఈ 3360 నెంబరుపై వెళ్తున్నాడు. ట్రాఫిక్ పోలీసులు మాత్రం ఏ మాత్రం సరిచూసుకోకుండా సీరియల్ నెంబరును మా ర్చేసి బైక్‌కు వేయాల్సిన ఫైన్‌ను ఇంటిలో పెట్టిన కారుకు వేయడంతో రాజేష్ కంగుతిన్నారు. ఇదేమిటని కంట్రోల్ రూం పోలీసులను కలవగా వారు ఓ లెటర్ ఇమ్మని అడిగారు. తప్పు మీరు పోలీసులు చేస్తే తాను లెటర్ ఎందుకు ఇవ్వాలంటూ ఆయన లెటర్ ఇవ్వకుండా వచ్చేశారు. నాలుగు రోజుల క్రితం 'మీరు త్వరగా చలానా మొత్తాన్ని కట్టకుంటే బండి సీజ్ చేస్తామంటూ పోలీసులు మెసేజ్ పంపారు. పోలీసులు తలచుకొంటే ఇలాగే వుంటుంది మరి.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	105, 113, 124
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 475

నిమ్మకూరు కళాశాల భవనాల వేలంపాట 6న

పామర్రు,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): నిమ్మకూరులోని ఏపీఆర్‌జేసీ కళాశాలకు చెందిన శిథిలావస్థలో ఉన్న బాలుర వసతి భవనాన్ని పడగొట్టి వాటికి సంబంధించిన మెటీరియల్స్ మొత్తం తీసుకుపోయేందుకు గాను ఈనెల ఆరోతేది ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకుమారి శుక్రవారం తెలిపారు. అసక్తిగలవారు ప్రవేశ రుసుం రూ రెండువేల నగదుతోపాటుగా వేలం కోసం దరావత్తు రూ.10వేలు చేల్లించి బహిరంగ వేలంపాటలో పాల్గొనవచ్చునని చెప్పారు. ఇతర వివరాలకోసం కళాశాల పనివేళలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య నేరుగా వచ్చి సంప్రదించాలని కోరారు.



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ మనోహర్

పశువులను రోడ్లపై వదిలితే బందిలదొడ్డికే..

గుడివాడ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : పశువుల యజమానులు వాటిని రహదారులపై వదిలితే మున్సిపాల్టీ ఆధ్వర్యంలో వాటిని బంధించి బందుల దొడ్డికి తరలించి గోశాలకు పంపిస్తామని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో పశువుల యజమానులు, ట్రాఫిక్ ఎస్సై, మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒకసారి పశువులను బందెల దొడ్డికి తరలిస్తే వాటిని విడిపించుకోవడానికి ఒక్కొక్క పశువుకు రూ.10వేలు జరిమానా కట్టాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఎస్సై నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ మాస పూజలు

గుడ్లవల్లేరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసం రెండవ శుక్రవారం వేమవరం కొండాలమ్మ అమ్మవారిదేవస్థానంలో తెల్లవారుజాము నుంచే అమ్మవారికి పంచామృత అభిషేకము నిర్వహించారు. మచిలీపట్నం హౌసింగ్ బోర్డుకు చెందిన భక్తులు మాధవ దంపతులు అమ్మవారి పూజా కార్యక్రమాలకు వినియోగించే ఇత్తడి సామగ్రిని ఆలయ ఈవో ఆకుల కొండల రావు, శివసంతోష్ శర్మ లకు అందజేశారు.

కూచిపూడి: కూచిపూడి బాలాత్రిపుర సుందరిదేవి ఆలయంలో అమ్మవారు లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చినముత్తేవి, పెదపూడి, నిడుమోలు, అయ్యంకి తదితర దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

గుడివాడ: స్థానిక నీలామహల్ రోడ్డులోని విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జాము నుంచే శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

తోట్లవల్లూరు : భద్రిరాజుపాలెం అన్నపూర్ణాదేవి సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అర్చకుడు శివ మహిధర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

స్వామిత్వ సర్వేపై అవగాహన తప్పనిసరి

● ఈవోపీఆర్‌డీ అమీర్ మీర్జా బాష



సమావేశంలో మాట్లాడుతున్న ఈవోపీఆర్‌డీ అమీర్ బాషా

నందివాడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): స్వామిత్వ సర్వేపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని మండల పంచాయతీ విస్తరణ అధికారి అమీర్ మీర్జా బాష పేర్కొన్నారు. పొలుకొండ పంచాయతీలో స్వామిత్వ సర్వేపై సచివాలయ సిబ్బంది , టీడీపీ గ్రామ నాయకులకు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా గ్రామంలో చెత్త సేకరణ పనులపై గ్రామస్థులతో ఇంటింటికి తిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులచే స్వామిత్వ సర్వే కార్యక్రమం మొదలు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం గ్రామంలో ఇంటింటికీ తిరిగి స్థలం ఎంత ఉన్నది, గ్రామ కంఠం భూమి ఒక్కొక్కరి పేర ఎంత భూమి ఉన్నది సర్వే చేయనున్నామన్నారు. తర్వాత భూ యజమానికి తనకు ఉన్న ఇంటి స్థలంపై సర్వే చేసిన సర్టిఫికెట్ ఇవ్వనున్నామని వివరించారు. నూతనంగా మంజూరైన పెన్షన్లు టీడీపీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విమల కుమారి, సర్పంచ్ ఝాన్సీ కుమారి, ఉప్పల వెంకటేశ్వరరావు, రామ శాస్త్రి, శ్రీనివాస రావు, ఏసుబాబు, గంగయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

పెదపారుపూడి : గ్రామాల్లో స్వామిత్వ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించటంతోపాటు పథకం యొక్క లబ్ధిని ప్రజలకు వివరించటానికి గ్రామసభలు దోహదం చేస్తాయని ఇంచార్జ్ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్వామిత్వ గ్రామసభలలో భాగంగా ఈ ఉదయం పెదపారుపూడి, మధ్యాహ్నం వానపాముల గ్రామసభల్లో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. మండలంలో స్వామిత్వ ఫేజ్-2 కింద 10 గ్రామపంచాయతీలు ఎంపికయ్యాయన్నారు. ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలు, సర్వే అసిస్టెంట్లు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ సర్వేలో కీలక భూమిక వహిస్తారని అన్నారు. పెదపారుపూడి గ్రామసభకు సర్పంచ్ చప్పిడి సమీరా, వానపాముల గ్రామసభకు సర్పంచ్ పాతూరి రమేష్ అధ్యక్షత వహించగా, పంచాయతీ కార్యదర్శులు జన్ను ఈశ్వరికుమారి, సలగాల రామకృష్ణ, సర్వే సహాయకులు అప్పన పార్ధు, సిహెచ్.నాగ లక్ష్మి, ఇంజనీరింగ్ సహాయకులు దేవి ప్రసన్న, వరప్రసాద్, డిజిటల్ సహాయకులు పల్లవి, అంజని, ఇతర సచివాలయ సహాయకులు పాల్గొన్నారు.



పెదపారుపూడిలో అధికారులతో మాట్లాడుతున్న శ్రీనివాస్



రామయ్య దంపతులను సత్కరిస్తున్న టీడీపీ నేతలు

ఘనంగా వర్ల రామయ్య జన్మదిన వేడుకలు

పామర్రు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, పామర్రు నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి వర్ల రామయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం విజయవాడలోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకలకు ఆయన తనయుడు పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా ఆధ్వర్యంలో పలువురు టీడీపీ , జనసేన నేతలు తరలివెళ్లి వర్ల జన్మదిన కేక్‌ను కట్ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ చంద్ర, లక్ష్మీదాసు, పాల్గొన్నారు. పామర్రులో దళిత గిరిజన హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి అందరికి పంచారు. ఆర్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కూచిపూడి : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య జన్మదినం సందర్భంగా మొవ్వ మండల టీడీపీ నేతలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మొవ్వ మండల టీడీపీ అధ్యక్షుడు రామలింగేశ్వరరావు, పార్టీ నేతలు చలసాని రమేష్ చౌదరి, కిరణ్, పాల్గొన్నారు.

లంకగ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

● డీఎస్పీ ధీరజ్ వినీల్

తోట్లవల్లూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి 2,18,543 క్యూసెక్కుల వరద నీటిని దిగువ కృష్ణానదీ పాయలకు విడుదల చేయటంతో వరద ఉధృతి బాగా పెరిగిందని, అందుచేత లంక గ్రామాల ప్రజలు, రైతులు తగిన జాగత్తలు పాటించాలని గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ సూచించారు. కృష్ణానది పాయల్లో వరదను పరిశీలించేందుకు శుక్రవారం తోట్లవల్లూరు, పాముల లంక గ్రామాల్లో డీఎస్పీ పర్యటించారు. కరెంటు స్తంభాలు వరదలో ఉంటే దగ్గరికి వెళ్ళకుండా జగ్రత్త వహించాలని ప్రజలకు సూచించారు. అలాగే పడవల్లో 20 మందికి మించి జనాలను ఎక్కించవద్దని యజమానులకు స్పష్టం చేశారు. ఎనిమిది లంక గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశామని తహసీల్దార్ ఎం.కుసుమకుమారి వివరించారు. సీఐ వై. చిట్టిబాబు, ఎస్సై సీహెచ్ అవినాష్ పాల్గొన్నారు.

గుడివాడ : రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా సూచనలకు అనుగుణంగా బ్యాంకర్లు విధిగా భద్రతా ప్రమాణాలను .పాటించాలని డీఎస్పీ ధీరజ్ వినీల్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. సీసీ కెమెరాల పనితీరు, సెక్యూరిటీ గార్డుల పనితీరు, సురక్షిత నగదు రవాణా, అన్‌లైన్ మోసాల నివారణ, సైబర్ భద్రత వంటి అంశాలపై సమీక్షించారు. రాత్రి సమయాల్లో ఏటిఎంల వద్ద చక్కని వెలుతురు, సెక్యూరిటీ గార్డును ఉంచాలన్నారు. ఈ సమావేశంలో సీఐ కొండపల్లి శ్రీనివాస్, ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు, , తదితరులు పాల్గొన్నారు.



పడవ యజమానులతో మాట్లాడుతున్న డీఎస్పీ ధీరజ్ వినీల్

తల్లిపాలతో వ్యాధి నిరోధకశక్తి పెంపు

● సీడీపీవో విజయఫ్లారెన్స్

గుడివాడ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : ప్రతి తల్లి తన బిడ్డకు ఆరు నెలలు వరకు పాలను అందిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని సీడీపీవో విజయఫ్లారెన్స్ అన్నారు. శుక్రవారం స్థానిక 25వ వార్డులోని పెద ఎరుకపాడు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా గర్భిణులు, బాలింతలకు ఆహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ జయంతి, హెచ్ యమ్ ఆళ్వారమ్మ, అంగన్వాడీ టీచర్లు లలితారాణి, ప్రమీలారాణి, ఎం.అరుణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

నందివాడ : గుడివాడ ప్రాజెక్టు నందివాడ సెక్టార్‌లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం జరుగుతుందని సూపర్‌వైజర్ నాగ శిరీష తెలిపారు. పెదవిరివాడలో సూపర్‌వైజర్ నాగ శిరీష అధ్యక్షతన శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. బిడ్డకు తల్లి పాలు పట్టించటం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లికి గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ వ్యాధులు రాకుండా ఉంటాయని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ జి.రజిని, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న విజయఫ్లారెన్స్

గుడ్లవల్లేరు : తల్లిపాలు పిల్లలకు ఎంతో ఆరోగ్యకరమైనవని ఐసీడీఎస్ సూపర్‌వైజరు డి.మేరి అన్నారు. శుక్రవారం డోకిపర్రులో అంగన్వాడీలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు తొలిరోజున ఆమె పాల్గొని తల్లులకు తల్లిపాల విశిష్టతను వివరాంచారు. కార్యక్రమంలో తల్లులు,బాలింతలు, కిశోర బాలికల తల్లులు , వై.యేసుమణి పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం

● జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్

గుడివాడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ ప్రజల చిరకాల కోరికను గుడివాడ-కంకిపాడు రహదారి గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణ నిమిత్తం నిధులు మంజూరు చేసినందుకు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములకు జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం స్థానిక జనసేన నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఎం గతి శక్తి పథకం కింద గుడివాడ-కంకిపాడు వరకు 27కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం చేపట్టనుండటంతో విజయవాడకు దూరంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. గుడివాడ నుంచి ఎన్‌హెచ్ 216హెచ్‌కు అనుసంధానంగా రహదారి నిర్మాణ నిమిత్తం నిధులను మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, వై.శ్రీనివాసరావు, పడాల పూర్ణ, గుండు వెంకట్రావు, ఇమ్మిడిశెట్టి భాను, జనపాల కిరణ్, షరీఫ్, కళ్యాణి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

నందివాడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): గత 10ఏళ్లుగా దండిగానపూడిలో విద్యుత్ సమస్య పరిష్కరించండి మహాప్రభో అంటూ విద్యుత్ అధికారుల చుట్టూ ,రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా పట్టించుకోలేదని టీడీపీ దండిగానపూడి గ్రామ అధ్యక్షుడు ఉబా నాగరాజు, టీడీపీ నేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 కేవీ విద్యుత్ వైర్లు చేపల చెరువుల మధ్యలో ఉండటం వల్ల కరెంట్ వైర్లు సాగిపోయి ఏ మాత్రం కొద్దిపాటి గాలి వచ్చినా వైర్లు కలసిపోయి తమ గ్రామానికి కరెంట్ ఉండేది కాదు. విద్యుత్ అధికారులకు ఫోన్ల ద్వారా తెలియపర్చినా వస్తున్నాం, చూస్తున్నాం అంటూ కాలయాపన చేయటంతో గ్రామస్థులు చీకటి రాత్రులు ఎన్నో గడిపారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు సమస్యలు విన్నవించుకోగా, విద్యుత్ అధికారులతో మాట్లాడి సుమారు రూ.7.50 లక్షలతో దండిగానపూడి రోడ్డు బారు నూతన స్తంభాలు ఏర్పాటుకు గ్రాంటు మంజూరు చేయించి శుక్రవారం పనులు ప్రారంభించినట్లు జగన్, నాగరాజు తెలిపారు.



నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది



విద్యార్థికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న శ్యామ్‌కుమార్

ఘనంగా డేటా సైన్స్‌డే వేడుకలు

గుడివాడ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : స్థానిక గౌరీ శంకరపురంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఇంటర్నేషనల్ డేటా సైన్స్‌డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూలెర్న్ హెచ్.ఆర్ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు. కోడ్ డీబగ్గింగ్, లోగో డిజైన్, మినీ ప్రాజెక్టు, క్విజ్ కార్యక్రమాలను నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ ఆలియా బేగం, ఏఐ అండ్ డేటా సైన్స్ విభాగాధిపతి సతీష్‌చంద్ర, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కుమార్, పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డుప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

పామర్రు : మచిలీపట్నం -విజయవాడ రహదారిపై వాణి సదన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ తీవ్రంగా గాయపడ్డాడు. శుక్రవారం ఉదయం సచివాలయ ఉద్యోగి హుస్సేన్(29) సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ నగదును లబ్ధిదారులకు పంపిణీ చే సేందుకు తన స్కూటీపై వెళుతుండగా బస్టాండ్ సమీపంలోఎదురుగా వచ్చే ద్విచక్రవాహనదారుడు అదుపు తప్పి హుస్సేన్‌ను తన బైక్‌తో ఢీకొన్నాడు. దీంతో హుస్సేన్ కాలు పాదంతోపాటు, మోకాలికి తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గుడివాడ : స్థానిక బేతవోలు వద్ద శుక్రవారం ద్విచక్రవాహనాన్ని ఎదురుగా అతివేగంగా వచ్చి ఏపీ 16 ఏఏ 9265నెంబరు గల ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో నగుళ్ల మహేష్ అనే యువకునికి తీవ్ర గాయమైంది. అతని ఎడమ కాలు విరిగింది. యువకుడిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహేష్ యిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్‌టౌన్ ఎస్.ఐ పి.గౌతమ్‌కుమార్ తెలిపారు.

యూరియా సరఫరా చేయడంలో కూటమి విఫలం : కైలే

పెదపారుపూడి : రైతుల అవసరాలకు తగ్గట్టు యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదపారుపూడిలోని తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో కలిసి తహసీల్దార్ శ్రీనునాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

పరిసరాలను పరిశుభ్రగా ఉంచుకోవాలి

● డీఎల్‌పీవో సంపత్ కుమారి

గుడివాడ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో చెత్త కుప్పలు వేయకుండా ఇంటికి వచ్చే వారికి చెత్తను అందజేయాలని డీఎల్‌పీవో సంపత్ కుమారి అన్నారు. శుక్రవారం చిరుచింతలలో డీఎల్‌పీవో చెత్త బండ్లను, డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించే విధానంపై మాట్లాడారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లైతే డెంగ్యూ, తదితర వ్యాధులు రావని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో జి.శ్రీనివాసరావు, కార్యదర్శి అనూష పాల్గొన్నారు.

కూచిపూడి: గ్రామాన్ని స్వచ్ఛ సుందర గ్రామంగా తీర్చిదిద్దేందుకు పెదపూడి గ్రామపంచాయతీ వారు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెత్త ఇచ్చుకో, గిఫ్ట్ పట్టుకో అంటూ ప్రచారం నిర్వహిస్తూ లక్కీ డ్రాలో బహుమతులు అందజేసే కార్యక్రమాన్ని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఇంటింటికి వచ్చే హరిత రాయబారులకు తడి, పొడి చెత్త వేరు చేసి ఇచ్చినట్లైతే హరిత రాయబాబురులు వారికి లక్కీ కూపన్లు అందిస్తారు. లక్కీ కూపన్ ఓపెన్ చేసిన వెంటనే కూపన్‌లో ఏ బహుమతి ఉంటే ఆ బహుమతి వారికి వెంటనే అందించే ఏర్పాటును గ్రామపంచాయతీ ఏర్పాటు చేసింది. ఈవో ప్రభుకుమార్, సర్పంచ్ తాతా రజని తెలిపారు. ఎంపిటిసి సభ్యులు అప్పికట్ల ఇమ్మానియేలు తదితరులు పాల్గొన్నారు.



చెత్త బండ్లను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో సంపత్ కుమారి

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు

తోట్లవల్లూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. తోట్లవల్లూరులో శుక్రవారం రాత్రి డొక్కు పార్థసారధికి రూ. 37 వేలు, వల్లూరు దానియేలుకి రూ.65వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గోపయ్య, రవీంద్రబాబు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ నిధుల విడుదల నేడు

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరులో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్ని శనివారం గుడివాడ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నామని వ్యవసాయాధికారి సునీల్ తెలిపారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ల రాము ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు లయన్స్ సేవాభవన్ వేదికలో గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయనున్నామని ఆయన తెలిపారు.

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ



పెదపారుపూడిలో..

పెదపారుపూడి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తగా మరో 88 మంది వితంతువులకు పింఛన్లు మంజూరు అయ్యాయని, శుక్రవారం పెన్షన్ల పంపిణీలో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో కలసి వారి వారి ఇళ్ల వద్ద పెన్షన్ అందిజేశామని పెదపారుపూడి డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేసే క్రమంలో ఉదయం మండలంలోని తమ్మలంపాడు, దోసపాడు, దూళ్లవానిగూడెం, మహేశ్వరపురం, గుర్విందగుంట, పెదపారుపూడి గ్రామాలను సందర్శించి పెన్షన్ పంపిణీలో శ్రీనివాస్ పాల్గొన్నారు.మండలంలో శుక్రవారం 93 శాతం పింఛన్లు పంపిణీ చేశామన్నారు.

గుడివాడ రూరల్: బొమ్ములూరులో మాజీ ఎంపీపీ గుత్తా శివరామకృష్ణ , మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి.శ్రీనివాస రావు, కార్యదర్శి రామ్మోహనరావు పాల్గొన్నారు.

పమిడిముక్కల : పింఛను తీసుకుంటూ చనిపోయిన వారి భార్యకు మరుసటి నెల నుంచి పింఛను అందజేస్తామన్న హామీని చంద్రబాబునాయుడు నిలబెట్టుకుంటున్నారని మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబూరావు అన్నారు. హనుమంతపురంలో కొత్తగా మంజూరైన 9 మంది వితంతువులకు పింఛన్లు శుక్రవారం పార్టీ నాయకులతో కలసి పంపిణీచేశారు. పార్టీ నాయకుడు మల్లి, శివనాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ మహేశ్ కార్యదర్శి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పెదపారుపూడి: వెంట్రప్రగడలో టీడీపీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అధ్యక్షతన పెన్షన్ పంపిణీ చేపట్టారు. మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 6544 మందికి శుక్రవారం పంపిణీ నిర్వహించారు. మండలంలో 7014 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కాగా నూతనంగా 122 వితంతు పెన్షన్లు మంజూరు చేశామని ఎంపీడీవో ఇమ్రాన్ తెలిపారు.

పామర్రు: ప్రజలకిచ్చిన వాగ్ధానాలు నేరవేర్చే ప్రక్రియలో భాగంగా పేదరికంలేని సమాజ స్థాపనకు నాందిపలికిన ఘనత చంద్రబాబుకే దక్కిందని పలువురు టీడీపీ నేతలన్నారు. 17వగ్రామ సచివాలయ పరిధిలో పింఛన్ల లబ్ధిదారులకు శుక్రవారం ఎన్టీఆర్ భరోస పింఛన్లను సచివాలయ ఉద్యోగులతోకలిసి పంపిణీ చేశారు.



పామర్రులో..

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	105, 113, 124
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 475

ప్రతి సోమవారం మీట్ యువర్ డీఎస్పీ

మచిలీపట్నం క్రైమ్, అగస్టు 1 (ఆంధ్రజ్యోతి): బందరు సబ్ డివిజన్ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మీట్ యువర్ డీఎస్పీ కార్యక్రమాన్ని నిరహిస్తున్నామని డీఎస్పీ సీహెచ్ రాజా తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటానని ప్రజలు నేరుగా తనను కలిసి సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు.

పేకాట ఆడుతున్న ఐదుగురు మహిళల అరెస్టు

పెడన, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పైడమ్మ లే అవుట్‌లో పేకాట ఆడుతున్న ఐదుగురు మహిళలను ఎస్సై జి.సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 12 వేలు స్వాధీనం చేసుకున్నారు.

950 క్యూసెక్కులు విడుదల చేయండి

● సాగునీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారు

● ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పెడన రూరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): బంటుమిల్లి కాల్వ ద్వారా రోజుకు 950 క్యూసెక్కుల నీరు విడుదలవ్వాల్సి ఉంటే, 450 క్యూసెక్కులే విడుదల చేస్తున్నారని వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ తెలిపారు. 950 క్యూసెక్కులు విడుదల చేయాలని ఆయన కోరారు. ఖరీఫ్‌లో సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతుండడంతో రైతులతో కలిసి కౌతవరం లాకుల వద్దకు వెళ్లి సాగునీటి విడుదలపై అధికారులతో ఆయన మాట్లాడారు. ఈరోజు 550 క్యూసెక్కుల నీరు విడుదలచేస్తామని డీఈఈ ఎస్.శ్రీను తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పూర్తిస్థాయి నీరు విడుదల చేయాలని కృష్ణప్రసాద్ కోరారు. ఏఈ లక్ష్మీతులసి, జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, కాగిత నాగేశ్వరరావు, వంశీ, వాయునందనరావు పాల్గొన్నారు.

29,718 మందికి అన్నదాత సుఖీభవ

● నియోజకవర్గ రైతులకు రూ.20.80 కోట్ల లబ్ధి: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 29,718 మంది రైతులకు రూ.20.80 కోట్ల మేర లబ్ధి చేకూరనుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవనిగడ్డ మండలంలో 2636 మంది రైతులకు రూ.1.85 కోట్లు, మోపిదేవి మండలంలో 4975 మందికి రూ.3.48 కోట్లు, కోడూరు మండలంలో 6173 మందికి రూ.4.32 కోట్లు, నాగాయలంక మండలంలో 5600 మందికి రూ.39.2 కోట్లు, ఘంటసాల మండలంలో 5510 మందికి రూ.3.86 కోట్లు, చల్లపల్లి మండలంలో 4824 మందికి రూ.3.38 కోట్లు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ప్రతీ రైతుకు ఈ పథకం ద్వారా రూ.7 వేలను తొలి విడత ఆర్థిక సాయంగా శనివారం బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని బుద్ధప్రసాద్ తెలిపారు.

ఉచిత బస్సు ప్రయాణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

● ప్రయాణికులకు అసౌకర్యం కలగనివ్వం: ఆర్టీసీ డీఎం హనుమంతరావు



చల్లపల్లి బస్టాండ్‌లో కండక్టర్‌తో మాట్లాడుతున్న డీఎం కె.హనుమంతరావు

చల్లపల్లి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): 'మహిళలకు ఈనెల 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమలుచేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రయాణికుల సంఖ్య పెరగనున్నందున బస్టాండ్‌లలో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నాం. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూస్తాం.' అని అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. శుక్రవారం చల్లపల్లి బస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో కూచిపూడి, మొవ్వ, చల్లపల్లి బస్‌స్టేషన్లను సందర్శించి సౌకర్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీఎం వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ పి.శ్రీధర్ పాల్గొన్నారు.

ఆకతాయిల ఆటకట్టిస్తున్న డ్రోన్లు

● 12 మందికి పోలీసుల కౌన్సెలింగ్

మచిలీపట్నం క్రైమ్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): 'బందరు పోలీసులు డ్రోన్ల సహాయంతో ఆకతాయిల ప్రతీ కదలికను పరిశీలిసున్నారు. విద్యార్థినులను వేధించేవారిని ఉపేక్షించం. కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి.' అని బందరు డీఎస్పీ సీహెచ్ రాజా హెచ్చరించారు. మచిలీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం లేడీ యాంప్టిల్ పాఠశాల, కళాశాలల వద్ద పోలీసులు డ్రోన్‌తో ఆకతాయిల కదలికలను పరిశీలించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారందరికి శక్తి టీం కౌన్సెలింగ్ ఇచ్చింది. మరోసారి ఇటువంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

భవిత కేంద్రాల్లో రికార్డుల పరిశీలన



పెడన భవిత కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కుముదిని సింగ్

పెడన/గూడూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పెడన, గూడూరు ఎంపీపీఎస్(మెయిన్) స్కూల్ పరిధిలోని దివ్యాంగ విద్యార్థుల భవిత కేంద్రాల్లో రికార్డులు, రిజిస్టర్లను సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కుముదిని సింగ్ పరిశీలించారు. శుక్రవారం భవిత కేంద్రాలను ఆమె సందర్శించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. దివ్యాంగ విద్యార్థులకు అమలవుతున్న పథకాలపై భవిత కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త కె.ఏడుకొండలు, పెడన ఎంఈవో-2 వై.వి.హరనాథ్, గూడూరు హెచ్ఎం పి.భారతి పాల్గొన్నారు.

తారకబ్రహ్మానికి పౌర సన్మానం



దేవబ్రాహ్మణ పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తారకబ్రహ్మంను సన్మానిస్తున్న ముమ్మనేని నాని

చల్లపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): దేవబ్రాహ్మణ పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితుడైన వాస్తు సిద్ధాంతి జక్కల తారక బ్రహ్మానికి రామలింగ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి పౌర సన్మానం చేశారు. ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంపీడీవో ఆకుల స్వభూప్రసాద్, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, వార్డుసభ్యులు బళ్లా వాసు, అంబటి భువనేశ్వరరావు, టీడీపీ నేత వేముల హరికృష్ణ, రావులపల్లి పండు గురుస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పులి గంగా సుధాకరరావు, దేవాంగ పెద్దలు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షుడికి పరామర్శ

పెడన, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు మామిడి లక్ష్మీనారాయణగుప్తాను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల గుప్తా గుండెకు రెండు స్టంట్లు వేశారు. బంగ్లా స్కూల్ సమీపంలోని గుప్తా నివాసానికి టీడీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెళ్లారు.



అవనిగడ్డలో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, బల్లిపర్రులో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, మచిలీపట్నం 45వ డివిజన్‌లో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్, 15వ డివిజన్‌లో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ హసీంబేగ్

వితంతువులకు భరోసా

● స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్

అవనిగడ్డ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పేద వితంతు మహిళలకు ప్రభుత్వం సామాజిక పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసానిస్తుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలో నూతన స్పౌజ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఏడవ వార్డుకు చెందిన షేక్ అనమతుల్లా, షేక్ కౌసర్ ఉన్నీసాకు పింఛన్లు అందజేశారు. మండలంలో 88 మంది వితంతువులకు నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో వనజ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను, షేక్ బాబావలి, లుక్కా శ్రీనివాసరావు, గౌస్, పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చల్లపల్లి మండలంలో 137..

చల్లపల్లి: మండలంలో 137 మందికి వితంతు ఫించన్లు మంజూరయ్యాయి. ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్‌లు పైడిపాముల కృష్ణకుమారి, డొక్కు నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, ఈవో పివి.మాధవేంద్రరావు తదితరులు ఫించన్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో ఏవీ రమణ, డిప్యూటీ ఎండీపీవో రవిశంకర్ పర్యవేక్షించారు.

కె.కొత్తపాలెంలో 11..

మోపిదేవి: కె.కొత్తపాలెంలో 11 పింఛన్లు మంజూరు కాగా, సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు చందన రంగారావులు సచివాలయ ఉద్యోగులతో కలిసి పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ దత్తా శేషుబాబు పాల్గొన్నారు.

కోడూరు మండలంలో 121..

కోడూరు: మండలంలో 121 పింఛన్లను కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. మాచవరం పరిధిలో సర్పంచ్ అప్పికట్ల లక్ష్మి పింఛన్లు పంపిణీ చేశారు. తెలుగుయువత మండల అధ్యక్షుడు కూరాకుల శివప్రసాద్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కూరాకుల శివయ్య, మాచవరం బూత్ కన్వీనర్ అప్పికట్ల సుబ్రహ్మణ్యం, వీఆర్వో మణిబాబు పాల్గొన్నారు.

నాగాయలంక మండలంలో 151..

నాగాయలంక: మండలంలో స్పౌజ్ పింఛన్లు 151 మంజూరయ్యాయి. తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, నేతలు లకనం నాగాంజనేయులు, కర్రి కృష్ణకుమారి, జనసేన నేత బండ్రెడ్డి మల్లికార్జున్, నంగేగడ్డలో జనసేన నేత సనకా శేషుబాబు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

పెడన నియోజకవర్గంలో 651 కొత్త పింఛన్లు

పెడన/పెడన రూరల్: సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 651 మంది వితంతువులకు పింఛన్లు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. పెడన పరిధిలో, బల్లిపర్రు గ్రామంలో ఆయన పింఛన్లను పంపిణీ చేశారు. పెడనలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ఎల్.చంద్రశేఖరరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, చందన నారాయణరావు, అబ్దుల్ ఖదీర్, గఫార్, మట్టా శివపావని, నాని, వాసా సాంబశివరావు పాల్గొన్నారు. బల్లిపర్రులో ఎండీవో కె.శివప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్ పాల్గొన్నారు.

గూడూరు: మండలంలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. డీసీ చైర్మన్ పోతన స్వామి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ బేగ్ గూడూరు సర్పంచ్ లింగం సులోచనారాణి, బేతాళ స్వామి, ఎండీ యాసిన్, ఈవో భాస్కరరావు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో..

మచిలీపట్నం టౌన్: నగరంలోని 45వ డివిజన్‌లో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు పింఛన్లు పంపిణీ చేశారు. టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, పాలపర్తి పద్మ, పి.వి.ఫణికుమార్ పాల్గొన్నారు. 15వ డివిజన్‌లో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు హసీంబేగ్ పింఛన్లు పంపిణీ చేశారు. మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ నగరంలో పలుచోట్ల పింఛన్లు పంపిణీ చేశారు. బందరు మండలం చిన్నాపురంలో మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, సర్పంచ్ కాగిత గోపాలరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పినిశెట్టి నిరంజనరావు, సురేష్ పింఛన్లు పంపిణీ చేశారు. కానూరులో తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ పింఛన్లు పంపిణీ చేశారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు



కనకదుర్గ అలంకారంలో ఈడేపల్లి శక్తిగుడిలో అమ్మవారు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్‌లోని మహిషాసురమర్దని అమ్మవారిని లక్ష గాజులతో అలంకరించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిపారు. ఈడేపల్లిలోని శక్తిగుడిలో అమ్మవారిని కనకదుర్గగా అలంకరించారు. రామలింగేశ్వరస్వామి, కొజ్జిల్లిపేట నాగేశ్వరస్వామి, బచ్చుపేట భ్రమరాంబ, కన్యకా పరమేశ్వరి, పోతేపల్లిలోని విజయకనదుర్గ ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు చేశారు.

వైభవంగా కుంకుమ పూజలు

అవనిగడ్డ: కొత్తపేట రామాలయంలో సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు కుంకుమ పూజలు చేశారు. సంస్థ కన్వీనర్ సుబ్బారావు, అవనిగడ్డ మండల కన్వీనర్ వెంకటేశ్వరరావు, మహిళా కన్వీనర్ శ్రీరామకుమారి, సబ్ డివిజన్ కన్వీనర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

పల్లపాటి అభినవ్‌కు 14 రోజుల రిమాండ్

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో యువతిని వంచించి మోసం చేసిన కేసులో పల్లపాటి అభినవ్‌ను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో శుక్రవారం హాజరుపరిచారు. చిలకలపూడి పోలీసు స్టేషన్ పరిధికి చెందిన యువతిని జూలై 29న అభినవ్ ఒడిశాకు తీసుకెళ్లాడు. వారిని పోలీసులు మచిలీపట్నం తీసుకొచ్చాక వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించకపోవడం, ఏడాది సమయం అడగడంతో యువతి తల్లి పోలీసుస్టేషన్ ఎదుట పురుగుమందు తాగింది. యువతి స్టేట్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకుని పోలీసులు సెక్షన్ 69, 318, 2బీ ప్రకారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. 14 రోజుల పాటు రిమాండ్‌కు పంపారు.



వక్కపట్లవారిపాలెం శివారు బ్రహ్మానందపురం కాలనీలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు

కూటమి పాలనలో ప్రగతి పథంలో రాష్ట్రం

నాగాయలంక, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందని టీడీపీ జిల్లా కార్యదర్శి లకనం నాగాంజనేయులు అన్నారు. శుక్రవారం వక్కపట్లవారిపాలెం, రేమాలవారిపాలెం గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తలశిల స్వర్ణలత, ఉప్పల ప్రసాద్, తలశిల రాఘవ, తానంకి చంటి, ఈపూరి నాగార్జున పాల్గొన్నారు.

చల్లపల్లిలో..

చల్లపల్లి: 67వ బూత్ పరిధిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు. సమస్యలు నమోదు చేసుకున్నారు. తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, షేక్ నబీ షెరీ, షేక్ ఇబ్రహీం, షేక్ జాబీర్, మేడికొండ రవిబాబు, ఆకుల శ్రీను, గుడివాక పుండరీకాక్షుడు పాల్గొన్నారు.

ఘనంగా వర్ల రామయ్య జన్మదినోత్సవం

నాగాయలంక, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పుట్టిన రోజు వేడుకలను వక్కపట్లవారిపాలెం శివారు బ్రహ్మానందపురం కాలనీలో శుక్రవారం పార్టీ నాయకులు, అభిమానుల నిర్వహించారు. కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేతలు తలశిల స్వర్ణలత, మెండు లక్ష్మణరావు, తానంకి చంటి, లకనం నాగాంజనేయులు పాల్గొన్నారు.

సందడిగా ఫ్రెషర్స్ డే



సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

నాగాయలంక, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లో శుక్రవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ విద్యార్థులను సీనియర్లు పరిచయం చేసుకున్నారు. హెచ్ఎం ఎ.సత్యనారాయణను విద్యార్థులు సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

140 పాస్‌పోర్టులు మంజూరు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): బందరు ఎండీవో కార్యాలయంలో రిజిస్టర్ చేయించుకున్న 140 మందికి పాస్‌పోర్టులు మంజూరు చేసినట్టు ఎండీవో సీహెచ్ వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ఎండీవో కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో ఆనందకుమార్ పాల్గొన్నారు.

పులిగడ్డలో బోరు ఏర్పాటు

అవనిగడ్డ రూరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పులిగడ్డలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ ఆధ్వర్యంలో రూ.18 వేలతో బోరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, ఈవో అనిత పర్యవేక్షించారు.

రామమందిర నిర్మాణానికి శంకుస్థాపన

కోడూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కృష్ణాపురం గ్రామంలో పునర్నిర్మిస్తున్న రామమందిరానిక శుక్రవారం తెల్లవారుజామున జనసేన నేత మండలి వెంకట్రామ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో ఆయన పాల్గొన్నారు. ముద్దినేని చంద్రరావు, ముద్దినేని గంగాప్రసాద్, ఇంకొల్లు సత్యనారాయణ, ముద్దినేని శ్రీమన్నారాయణ, కాగిత రామారావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య పశువులు

● ఇబ్బంది పడుతున్న స్థానికులు





ఈడేపల్లిలో పోతన రంగనాయకమ్మ వీధిలో ఇరుకైన సందులో గేదెలు, పేడ కుప్ప

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం టౌన్): ఈడేపల్లిలో పోతన రంగనాయకమ్మ వీధిలో జనావాసాల మధ్య పశువుల కొట్టాం కారణంగా ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. ఇరుకైన సందులో రోజూ 50 పశువులు తిరుగుతుంటాయని, పశువులను కట్టేసే చావిడి వద్ద పేడకుప్పల కారణంగా దోమలు, పురుగులతో ఇబ్బంది పడు తున్నామని తెలిపారు. వీధిలో పశువుల పేడ దుర్గంధం వెదజల్లు తోందని అంటున్నారు. దీనిపై స్థానికులు పదినం నాగ మారుతీరావు, రోజా, దుర్గారావు, ఝాన్సీ, రేవతి తదితరులు కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో ఇటీవల ఫిర్యాదు చేశారు. పశువుల పాక టీడీపీ నాయకుడు మాధవ్‌కు చెందినవని, మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు.

దోమలు, పురుగులతో ఇబ్బంది పడుతున్నాం



పోతన రంగనాయకమ్మ వీధిలో పశువుల చావిడి కారణంగా ఇబ్బంది పడుతున్నాం. వర్షం వచ్చిన సమయంలో పేడ కుప్పలు దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. సాయంత్రమైతే దోమలు, పురుగులు ఇళ్లలోకి వచ్చేస్తున్నాయి. తలుపులు వేసుకుని ఇళ్లల్లో కూర్చోవాల్సి వస్తోంది.

- పదినం నాగమారుతీరావు, స్థానికుడు

నెల రోజుల్లో పశువులను తరలిస్తామన్నారు

పోతన రంగనాయకమ్మ వీధిలో పశువుల సమస్యపై యజమాని మాధవతో మాట్లాడాం. నెల రోజుల్లో ఇక్కడ నుంచి పొలంలో నిర్మించిన పశుశాలకు తరలిస్తామన్నారు. ప్రతి శనివారం పేడ తీయిస్తామన్నారు. శానిటేషన్ సిబ్బంది రోజూ ఇక్కడ కాలువలను శుభ్రం చేస్తున్నారు. బ్లీచింగ్, సున్నం చల్లుతాం. - మహేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్